

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా





సంపుటి - 07 | సంచిక 172 | ఎడిటర్ : బరిగెల శివ | శనివారం 23, మే 2026 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పంజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్


# దేశ ప్రజలపై.. దాడులు చేయిస్తున్నారు!





దేశంలో శాంతియుగం కనుమరుగవుతుంది

దాడులను ప్రోత్సహిస్తున్న నాయకులపై శిక్షలు ఉండవా

అకారణంగా ప్రజల ప్రాణాలు తీస్తున్న వ్యక్తులను ఎన్కౌంటర్స్ చేయాలి

దేశవ్యాప్తంగా పెరిగిపోతున్న దాడులే దాడులు

తుపాకులు చేత పట్టుకొని రోడ్లపై తిరుగుతున్న యువత

కత్తులు కటార్లతో రెచ్చిపోతున్న అల్లరి మూకలు

విచ్చలవిడిగా జరుగుతున్న దాడులను ఊరికే వదిలేస్తున్నారు

ప్రజల ప్రాణ నష్టానికి ప్రజల ఆస్తినష్టానికి బాధ్యులెవరు

ప్రశాంతంగా ఉండే దేశాన్ని ప్రాంతాలవారీగా దాడులు చేయిస్తున్నారు

నేపాల్ పరిస్థితి దేశంలో రాబోనుందా !

దేశ పరిస్థితులను ఉన్నది ఉన్నట్లుగా చూపిస్తున్న సోషల్ మీడియా : డాక్టర్ బరిగెల శివ





డాక్టర్ బరిగెల శివ
జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

భారతదేశంలో రాజకీయ పాలన సాగుతుందా అనే కోణంలో పెను అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని బరిగెల శివ అన్నారు.దేశంలో పెరిగిపోతున్న అల్లర్లు రాజకీయ నాయకుల కనుసందుల్లో జరుగుతున్నవేనని అలాంటి దాడులను కట్టడి చేయడం రాజకీయ నాయకుల వల్ల కాదు కదా చట్టాల వల్ల న్యాయస్థానాల వల్ల కూడా కావడంలేదని వివరించారు.ప్రశాంతంగా బ్రతుకుతున్న ప్రజల మధ్య రాజకీయ విద్వేషాలు రెచ్చగొట్టి రాజకీయ ఎన్నికలు నిర్వహించబడుతున్న ప్రతి సందర్భంలో దాడులతో రెచ్చగొడుతూ ప్రజల ప్రాణాలు తీస్తూ విభిన్నమైన కోణాల్లో రాష్ట్రాలను పాలించే ఏర్పాటు చేసుకుంటున్నారని తీవ్రంగా విమర్శించారు.ప్రశాంతంగా ఉండే దేశాన్ని ప్రాంతాలవారీగా దాడులు చేయిస్తున్న వ్యక్తులపై కఠినమైన చర్యలు

- మిగతా 2లో..






## భారత రాజ్యాంగం బలమైన శక్తి

గ్రామ గ్రామం భారత రాజ్యాంగం

దేశాన్ని నుండి రక్షించేది రాజ్యాంగమే

తెలంగాణ వ్యాప్తంగా రాజ్యాంగ చైతన్య యాత్రకు శ్రీకారం

ప్రజలకు అర్థమయ్యేలా భారత రాజ్యాంగాన్ని ప్రకటించాలి

ఎవ్వడు ఎన్ని కుట్రలు చేసినా రాజ్యాంగం ముందు తలొగ్గాల్సిందే : డాక్టర్ బరిగెల శివ

3




## మహిళా సంఘాలకు రుణాలపై భట్టివిక్రమార్క శుభవార్త

వడ్డీలేని రుణాలను రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు

పెంచుతామన్న భట్టివిక్రమార్క

సంక్షేమ పథకాలు, ఆర్థిక స్వావలంబన, ఫ్యూచర్ సిటీ నిర్మాణం వంటి వాటికి ప్రాధాన్యత

వ్యవసాయ రంగంలో లక్ష్యాలను మించి రుణాలు ఇస్తున్నాయని బ్యాంకులకు కితాబు



2

## పగలు రాత్రి తేడా లేకుండా...

2

ఒంటరి పోరాటంతో ప్రజల మధ్య తనకంటూ గుర్తింపు తెచ్చుకున్న డా. బరిగెల శివ

## తెలంగాణ విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి రాజీనామా

7





## ప్రజా సమస్యలపై ప్రభుత్వ అధికారులతో భేటీ

2

ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటున్న అధికారులను గౌరవించుకోవాలి

ప్రజా ప్రయోజనాలే జై భీమ్ సంస్థకు ముఖ్యం

సీఎం కార్యాలయంలో జై భీమ్ టీవీ చైర్మన్ డాక్టర్ బరిగెల శివ మర్యాదపూర్వక భేటీ

# పగలు రాత్రి తేడా లేకుండా...

**ఒంటరి పోరాటంతో ప్రజల మధ్య తనకంటూ గుర్తింపు తెచ్చుకున్న డా. బరిగెల శివ**




**హైదరాబాద్(జై భీమ్ న్యూస్)**

నాడు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అణగారిన వర్గాల హక్కుల కోసం ఒంటరిగా పోరాడి చరిత్రలో నిలిచినట్లే, నేడు అదే ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ డా. బరిగెల శివ తనదైన శైలిలో సామాజిక పోరాటాన్ని కొనసాగిస్తున్నారు. పగలు రాత్రి తేడా లేకుండా ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడం, బహుజన సమాజ గొంతుకగా నిలవడం, రాజ్యాంగ విలువలను ప్రజల్లోకి తీసుకెళ్లడం లక్ష్యంగా ఆయన కృషి చేస్తున్నారు. జై భీమ్ టీవీ మరియు జై భీమ్ దినపత్రిక ద్వారా అనేక సామాజిక అంశాలను ప్రజల ముందుకు తీసుకువస్తూ ప్రత్యేక గుర్తింపును సంపాదించారు. "ఈరోజు ప్రజలు నన్ను గుర్తుపడుతున్నారు అంటే అది నా వ్యక్తిగత గొప్పతనం కాదు. జై భీమ్ టీవీ, జై భీమ్ దినపత్రిక ద్వారా ప్రజల్లో ఏర్పడిన విశ్వాసమే కారణం" అని డా. బరిగెల శివ పేర్కొన్నారు. ప్రస్తుతం మీడియా రంగంలో నిజాయితీతో నిలబడటం అంత సులభం కాదని, మీడియా సంస్థలను నడపాలంటే ఆర్థిక వనరులు, ధైర్యం, నిబద్ధత అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. అయినప్పటికీ సామాజిక బాధ్యతను మరవకుండా ప్రజల పక్షాన నిలబడటమే తన లక్ష్యమని స్పష్టం చేశారు. "నిజాయితీ ఎంతకాలం పనిచేస్తుందో తెలియదు. కానీ అన్యాయానికి వ్యతిరేకంగా చేసే పోరాటం మాత్రం ఎప్పటికీ ఆగదు. నా లక్ష్యం వ్యక్తిగత విజయం కాదు, సమాజ విజయం" అని ఆయన అన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను గుండెల్లో పెట్టుకుని చివరి శ్వాస వరకు ప్రజల కోసం, బహుజన సమాజ హక్కుల కోసం తన పోరాటం కొనసాగుతుందని డా. బరిగెల శివ తెలిపారు.

# మహిళా సంఘాలకు రుణాలపై భట్టివిక్రమార్క శుభవార్త

**వడ్డీలేని రుణాలను రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచుతామన్న భట్టివిక్రమార్క**

**సంక్షేమ పథకాలు, ఆర్థిక స్వావలంబన, ఫ్యూచర్ సిటీ నిర్మాణం వంటి వాటికి ప్రాధాన్యత**

**వ్యవసాయ రంగంలో లక్ష్యాలను మించి రుణాలు ఇస్తున్నాయని బ్యాంకులకు కితాబు**

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

మహిళా స్వయం సహాయక సంఘాలకు ఇచ్చే వడ్డీలేని రుణాలను రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచనున్నట్లు తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క చెప్పారు. ప్రజాభవన్‌లో 49వ రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మల్లుభట్టి విక్రమార్క మాట్లాడుతూ, సంక్షేమ పథకాలు, ఆర్థిక స్వావలంబన, ఫ్యూచర్ సిటీ నిర్మాణం, మహిళా సాధికారత, మూసీ పునరుజ్జీవనం వంటి అంశాలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందని అన్నారు. వ్యవసాయ రంగానికి సంబంధించి లక్ష్యాలను మించి బ్యాంకులు రుణాలు ఇస్తున్నాయని ఆయన హర్షం వ్యక్తం చేశారు. పారిశ్రామిక రంగంలో దేశంలోనే అత్యంత వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటి అన్నారు. ఈ క్రమంలో సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమలు, మహిళలు, దళిత, గిరిజన, యువ పారిశ్రామికవేత్తలకు రుణాల పంపిణీపై బ్యాంకులు మరింత దృష్టి పెట్టాలని అన్నారు.

## భూమి ఇతరుల పేరుమీదకు మారిందని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఎన్నారై నిరసన

**జిన్నారం మండలం పరిధిలోని శివనగర్ గ్రామవాసి రవిశంకర్ నిరసన**

**2007లో భూమి కొనుగోలు చేసి పాసు పుస్తకాలు తీసుకుని అమెరికా వెళ్లిన రవిశంకర్**

**ఆ తర్వాత మరొకరి పైకి తన భూమి మారినట్లు గుర్తించిన రవిశంకర్ అమెరికా నుంచి వచ్చి తహసీల్దారు కార్యాలయం ఎదుట నిరసన**

**సంగారెడ్డి, జై భీమ్ న్యూస్**




తెలంగాణలోని సంగారెడ్డి జిల్లాలో తన వ్యవసాయ భూమి రికార్డుల్లో ఇతరుల పేరు మీదకు మారిందని తహసీల్దారు కార్యాలయం ఎదుట ఒక ఎన్నారై నిరసనకు దిగారు. జిన్నారం మండల పరిధిలోని శివనగర్ గ్రామానికి చెందిన రవిశంకర్ 2007లో సర్వే నెంబర్ 172లో 14 గుంటల భూమిని కొనుగోలు చేశారు. పాసు పుస్తకాలు తీసుకున్న అనంతరం ఆయన అమెరికా వెళ్లిపోయారు. ఆ భూమిని మల్లమ్మ అనే పేరుపైకి రెవెన్యూ అధికారులు మార్చినట్లు తెలుసుకున్న రవిశంకర్ అమెరికా నుంచి గ్రామానికి వచ్చారు. గత ఆరు నెలలుగా రెవెన్యూ అధికారులను కలిసి తమ భూమి హక్కుల కోసం పోరాడుతున్నారు. అయితే తన సమస్యను ఎవరూ పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులకు పలుమార్లు వినతిపత్రాలు ఇచ్చిన సమస్య పరిష్కారం కాలేదని వాపోయారు. దీంతో ఆయన తాజాగా జిన్నారం తహసీల్దారు కార్యాలయం ఎదుట ఆందోళనకు దిగారు. తన భూమి ఇతరుల పేరు మీదకు మారిందని, తన భూమిని తన పేరు మీదకు మార్చే వరకు ఆందోళన విరమించేది లేదని అన్నారు. జూన్ మొదటి వారంతో తన అమెరికా వీసా గడువు ముగియనుందని, తాను తిరిగి వెళ్లవలసి ఉంటుందని అన్నారు. కానీ తన భూమి కోసం తాను ఇక్కడే ఉండవలసిన పరిస్థితులు ఏర్పడుతున్నాయని వాపోయారు. ఆయన సమస్యపై ఆర్డీవో స్పందించారు. రెండు రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో రవిశంకర్ ఆందోళన విరమించారు.

# దేశ ప్రజలపై దాడులు చేయిస్తున్నారు

మొదటి పేజీ తరువాయి

తీసుకోవాలని డిమాండ్ చేశారు.రాజకీయ పార్టీలకు చెందిన మీడియాలే దేశాన్ని పాడు చేయిస్తున్నాయని ఘాఢంగా హెచ్చరించారు.కల్పితాలను కట్టుకథలను వల్లిస్తూ దేశ అభివృద్ధి అంటూ సంబోధిస్తున్న సన్నాసులను తరిమి తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు.ప్రజల మనోభావాలను పట్టించుకోకుండా ప్రజల జీవన విధానాలను పరిగణలోకి తీసుకోకుండా రాజకీయ ఎన్నికలు అనగానే సాధారణ ప్రజలపై దాడులు చేయిస్తున్న రాజకీయ నాయకులను రాజకీయ పార్టీల నుండి శాశ్వతంగా నిర్మూలించే చట్టాలను తీసుకురావాలని పిలుపునిచ్చారు.దేశవ్యాప్తంగా మహిళలను మానభంగాలు చేసి జైలు జీవితాలను అనుభవించి జైల్లో నుండి విడుదల పొందిన ఖైదీలను పూలదండలతో సన్మానించే సన్నాసి సాంప్రదాయాలు దేశాల్లో పెరిగిపోతున్నాయని తీవ్రంగా హెచ్చరించారు.మరోవైపు మతపరమైన దాడుల్లో పైసలు ఏరుకుంటున్న మనువాదులు పెరిగిపోతున్నారని మొత్తం మీదుగా ప్రపంచంలో ఎక్కడా లేని మతపరమైన దాడులు భారతదేశంలో పెరిగిపోతుండడం రాజకీయ హీనతగా పరిగణించాల్సి ఉంటుందన్నారు.దేశ ప్రధాని మోడీకి దేశ ప్రజలపై పట్టింపు లేకుండా పోతుండడం దేశ హోం శాఖ మంత్రి అమీషాకు దేశంలో జరుగుతున్న దాడులను అదుపు చేసే శ్రద్ధ లేకుండా పోతుండడం దేశ ప్రజల దౌర్భాగ్యంగా వర్ణించాల్సి ఉంటుందన్నారు.12 సంవత్సరాలుగా దేశాన్ని పాలిస్తున్న నాయకులు దేశ అభివృద్ధిలో సాధించిన ఘనతను చెప్పమంటే విదేశాలపొంటి తిరుక్కుంటూ సంబరాలు జరుపుకుంటున్నారని అదే సందర్భంలో దేశంలో ప్రాణాలు కోల్పోతున్న ప్రజలను పట్టించుకోకుండా సంబరాల్లో మునిగితేలుతున్న ప్రధాన నాయకులు దేశ ప్రజలు పెద్ద ఎత్తున చివాట్లు పెడుతున్నారని గుర్తు చేశారు.దేశంలో చాలా ప్రాంతాలు దాడులతో కాలిపోతుంటే ప్రధాని నరేంద్ర మోడీ విదేశాల్లో సంబరాలు చేసుకుంటున్నారని తీవ్రంగా విమర్శించారు.దేశ ప్రజల బాగోగులను పట్టించుకోవాల్సిన ప్రధాని దేశ ప్రజలు తీవ్రమైన దాడులు అనుభవిస్తుంటే పట్టింపు లేకుండా దేశ పాలనను గాలికి వదిలేసాడని ఎద్దేవ చేశారు.దేశంపై పగబట్టి దాడులు చేయిస్తున్నారని తీవ్రంగా హెచ్చరించారు.ఇతర దేశాలలోని ఉగ్రవాదుల కన్నా భారతదేశంలోని రాజకీయ ద్రోహులనే దేశద్రోహులుగా పరిగణించాలని పేర్కొన్నారు.ప్రజల ప్రాణాలతో చెలగాటలాడుతున్న ప్రధాని మోడిని ప్రపంచ దేశాలు ప్రశ్నించాలని పిలుపునిచ్చారు.విదేశాల్లో పర్యటిస్తున్న మోడీ పలు ప్రధాన సమావేశాల్లో పాల్గొంటున్న సందర్భాల్లో ఆయా దేశాల జర్నలిస్టులు ప్రశ్నిస్తున్న ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా సభలపై నుండి దిగిపోతున్నాడని దాన్ని దేశ ప్రజలే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఉన్నటువంటి ప్రజలంతా లోతైన స్థాయిలో గమనిస్తున్నారని గుర్తు చేశారు.లక్షల కోట్లు పోగేసుకుంటున్న ఆదాని దేశాన్ని దివాలా తీయిస్తున్నాడని అధాని ఆస్తులను కాపాడడానికి అధాని వ్యాపారాలను పెంపొందించడానికి దేశ ప్రధాని విదేశాల టూర్లు పెట్టుకుంటున్నట్లుగా దేశ ప్రజలు తీవ్రమైన అనుమానాలను వ్యక్తం చేస్తున్నారన్నారు.పశ్చిమ బెంగాల్ పై పగబట్టిన రాక్షసులెవరో అర్థం కావడం లేదు కానీ రాష్ట్రాన్ని పూర్తిస్థాయిలో ధ్వంసం చేస్తున్నారని కొత్తగా ఏర్పడిన బిజెపి పార్టీ అధికారంలోకి రాగానే ఇంత తీవ్రమైన దాడులు ఇంత తీవ్రమైన ప్రాణనష్టం ఇంత తీవ్రమైన మరణాలు రాష్ట్ర చరిత్రలో ఎప్పుడు జరగలేదని గుర్తు చేశారు.మరోవైపు మంటల్లో కాలిపోతున్న మణుపూర్ రాష్ట్రాన్ని కాపాడాల్సింది పోయి ఇంకా రెండు తెగల మధ్య కక్షలను పెంపొందిస్తూ ఒకరికి ఒకరు ప్రాణాలు తీసుకునే విధంగా రాష్ట్ర పాలన నడిపిస్తున్న బిజెపి మణిపూర్ ప్రజల ప్రాణాలను ఇంకెంతకాలం బలిగొంటారంటూ సూటిగా నిలదీశారు.ప్రజలకు తినడానికి ఆరపదార్థాలు కరువయ్యే స్థితికి దిగజార్చిన ప్రధాని రాజకీయ హీనతకు తెరలేపుతున్నాడని తీవ్రంగా మండిపడ్డారు.దేశంలో పదవికాంక్షలు పెరిగిపోతున్నాయని రాజకీయ పదవులు ఆశిస్తున్న వ్యక్తులే ప్రజల ప్రాణాలు తీస్తున్నారని అందులో దేశాన్ని పాలిస్తున్న నాయకులు మొదటి వరుసలో ఉంటారంటూ తీవ్రంగా హెచ్చరించారు.దేశవ్యాప్తంగా శాంతిభద్రతల పరిస్థితి ఎంత హీనమైన స్థితికి దిగజారిపోయిందో ఆయా రాష్ట్రాల్లో జరుగుతున్న దాడులు దేశ పరిస్థితులను తెలియజేస్తున్నాయని గుర్తు చేశారు.మేధావులంతా దాడుల ముసుగులో మంత్రముగ్ధులవుతున్నారని ప్రజల ప్రాణాలు తీయిస్తున్న రాజకీయ నాయకులను మహానుభావులు అంటూ పొగిడే స్థితికి మేధావి వర్గం సిద్ధపడ్డట్లుగా ఉన్నారని అవహేళన చేశారు.




**తుపాకుల ప్రభావం తూట్లు పొడుస్తుంది..**

అడవి ప్రాంతాల్లో జీవిస్తున్న వ్యక్తులను తుపాకులు చేతపట్టుకున్నారని పలు రకాల అనుమానాలతో నక్సలైట్లుగా పనిచేస్తున్నారని ఎన్కౌంటర్లు చేస్తూ వాళ్ల శవాలను కూడా కుటుంబాలకు అప్పగించకుండా అడవి ప్రాంతాల్లోనే ఖననం చేస్తున్న ప్రభుత్వాలు మిట్ట మధ్యాహ్నం నడిరోడ్లపై తుపాకులతో కత్తులతో తిరుగుతూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న వ్యక్తులను ఎందుకు నక్సలైట్లుగా పరిగణిస్తలేరంటూ గుర్తు చేశారు.అడవుల్లో జీవిస్తున్న వ్యక్తులు నక్సలైట్లు అయితే రోడ్లపై దర్జాగా మారణాయుధాలు చేత పట్టుకొని తిరుగుతున్న వ్యక్తులను ఏమనాలో దేశాన్ని పాలిస్తున్న నాయకులు చెప్పాలని డిమాండ్ చేశారు.ప్రజల ప్రాణాలకు రక్షణ లేకుండా శాంతిభద్రతలకు పూర్తి విగాతాలు కలిగిస్తున్న అసాంఘిక శక్తులను తీవ్రంగా శిక్షించాలని తెలిపారు.దేశంలో దినదినానికి పెరిగిపోతున్న దాడుల వల్ల ప్రపంచ దేశాలు భారతదేశాన్ని చిన్నచూపు చూస్తున్నాయని వాటిని ఏమాత్రం పరిగణలోకి తీసుకోకుండా దేశాన్ని పాలిస్తున్న నాయకులు దేశం గొప్పగా అభివృద్ధి చెందుతుంది అంటూ ప్రచారాలు చేసుకోవడం పనికిరాని పాలనకు నిదర్శనంగా మారిపోతుందన్నారు.దేశ ప్రజల అభివృద్ధి గణాంకాలను పసిగట్టాల్సిన మేధావులు కూడా దేశ తిరోగమన పరిపాలన కాలానికి వత్తాసు పలుకుతుండడం వికారంగా ఉందన్నారు.అకారణంగా సాధారణ ప్రజలపై దాడులు చేస్తూ ప్రాణాలు తీస్తున్న వ్యక్తులను చట్టాలతో సంబంధం లేకుండా ఎన్కౌంటర్లు చేయాలని ప్రభుత్వాలకు తెలిపారు.12 సంవత్సరాల కాలంలో దేశ సరిహద్దుల్లో క్రమం తప్పకుండా కాల్పులు జరుగుతూనే ఉన్నాయని దేశంలోపల దాడులు పెరిగిపోతూనే ఉన్నాయని వాటిపై మేధావులు స్పందించకపోవడం బాధాకరమన్నారు.మరోవైపు కావాలనే దాడులకు ప్రేరేపిస్తున్నారనే ఉదంతాలు తీవ్రంగా పెరిగిపోతున్నాయని మొత్తం మీదుగా శాంతియుతంగా ఉన్న భారతదేశాన్ని దాడులమయంతో నింపుతున్న మత ఉన్మాదుల శక్తుల ఆగడాలు నియంత్రించబడాలని పిలుపునిచ్చారు.విచ్చలవిడిగా జరుగుతున్న దాడులను ఊరికే వదిలేయకుండా దేశంలో జరుగుతున్న ప్రధాన అల్లర్లకు పాత్రధారులను సూత్రధారులను పసిగట్టి కఠినంగా శిక్షించాలని కోరారు.అలాంటివాళ్లు రాజకీయాల్లో ఉంటూ రాజకీయ ప్రభావాన్ని రాజకీయ అధికారాన్ని చేతుల్లోకి తీసుకొని ఇలాంటి బలవంతపు దాడులు చేయిస్తున్నారని ప్రతి రాష్ట్రంలో జరుగుతున్న దాడుల వెనుక ప్రధాన రాజకీయ నాయకుల కుట్రలు బలంగా ఉంటున్నాయని అదే సందర్భాల్లో ప్రధాన నాయకులు అంతా బహిరంగ సభలలో వాళ్లకు గిట్టని పార్టీలపై, గిట్టని ప్రజలపై, గిట్టని నాయకులపై చెలరేగిపోండంటూ పార్టీల కార్యకర్తలను ఉసిగొల్పడం దేశ పాలనలో చెదిరిపోలేని తీవ్రవాదాన్ని ప్రేరేపించేలా చేస్తుందని ఘాటుగా విమర్శించారు.ప్రజలు భరించరాని విషయాలను గమనించాల్సి వచ్చినప్పుడు దేశవ్యాప్తంగా పోలీస్ అధికారుల ముందే పోలీసు సిబ్బంది ముందే దాడులు జరుగుతుండడం ప్రజల ప్రాణాలు తీస్తుండడం తుపాకులు పట్టుకుని తిరుగుతుండడం దేశ చరిత్రలో ఎప్పుడు జరగలేదని అలాంటి దాడులను ప్రేరేపించడం దేశ భవిష్యత్తుపై దాడి చేయడమే అన్నారు.భవిష్యత్తు లక్ష్యాలను చేరుకోవలసిన యువత రాజకీయ పార్టీలకు అలవాటు పడి రాజకీయ నాయకుల అడుగుజాడల్లో నడుస్తూ మరణయుగాలను చేతుల్లో పట్టుకొని తుపాకుల తూట్లకు ప్రజలను బలికొంటున్నారని అలాంటి సంస్కృతిపై న్యాయస్థానాలు మాత్రమే కట్టుదిట్టమైన రక్షణ కల్పించే చట్టాలను రూపొందించగలరని గుర్తుకు చేస్తూ దేశ రక్షణ కోసం శాంతిభద్రతల పరిరక్షణ కోసం ప్రత్యేకమైన చట్టం ఏర్పడాల్సిందేనంటూ కోరారు.

# ప్రజా సమస్యలపై ప్రభుత్వ అధికారులతో భేటీ

**ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటున్న అధికారులను గౌరవించుకోవాలి**

**ప్రజా ప్రయోజనాలే జై భీమ్ సంస్థకు ముఖ్యం**

**సీఎం కార్యాలయంలో జై భీమ్ టీవీ ఛైర్మన్ డాక్టర్ బరిగెల శివ మర్యాదపూర్వక భేటీ**

**హైద్రాబాద్, 22 మే 2026(జై భీమ్ న్యూస్)**

ప్రజా సమస్యలను నిరంతరం వెలుగులోకి తీసుకువస్తూ, సామాజిక బాధ్యతతో ముందుకు సాగుతున్న జై భీమ్ టీవీ ఫౌండర్, ఛైర్మన్ డాక్టర్ బరిగెల శివ తెలంగాణ ముఖ్యమంత్రి కార్యాలయంలో సీఎం సీపీఆర్వో మల్సూర్ ని, అలాగే ముఖ్యమంత్రి ఓఎస్డీ శ్రీనివాస్ ని వారి ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం, సామాజిక న్యాయం, మీడియా బాధ్యత, అణగారిన వర్గాల అభ్యున్నతి వంటి అనేక కీలక అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. సమాజంలో జరుగుతున్న అన్యాయాలు, పేద ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, గ్రామీణ ప్రాంతాల సమస్యలు, నిరుద్యోగం, విద్య, వైద్యం వంటి అంశాలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో మీడియా పాత్ర ఎంతో కీలకమని ఈ సమావేశంలో అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా ప్రజల ఆశలు, ఆకాంక్షలు, బాధలు ప్రభుత్వానికి చేరేలా మీడియా ఒక వంతెనలా పనిచేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నిజమైన లబ్ధిదారులకు చేరేలా ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన బాధ్యత మీడియాపై ఉందని చర్చించారు. పేదలు, దళితులు, బీసీలు, గిరిజనులు మరియు అణగారిన వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా ప్రజలకు చేరవేయడంపై కూడా చర్చ సాగింది. ఈ భేటీ అత్యంత ఆత్మీయ వాతావరణంలో కొనసాగగా, ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, ప్రజా సమస్యల పరిష్కారంలో మీడియా మరియు



ప్రభుత్వం పరస్పర సహకారంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. సామాజిక మార్పు, సమానత్వం, రాజ్యాంగ విలువల పరిరక్షణ కోసం జై భీమ్ టీవీ చేస్తున్న సేవలను ఈ సందర్భంగా అభినందించారు. ఈ సందర్భంగా డాక్టర్ బరిగెల శివ మాట్లాడుతూ ప్రజల సమస్యలను వినిపించడం మా బాధ్యత... ఆ సమస్యలకు పరిష్కారం దొరికే వరకు పోరాడటం మా నిబద్ధత. జై భీమ్ టీవీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తుంది అని పేర్కొన్నారు. ప్రజా హక్కుల సాధన, సామాజిక న్యాయం, రాజ్యాంగ పరిరక్షణ కోసం భవిష్యత్తులో మరింత బలంగా పనిచేస్తామని ఆయన స్పష్టం చేశారు.

# భారత రాజ్యాంగం బలమైన శక్తి

**గ్రామ గ్రామం భారత రాజ్యాంగం**
**దేశాన్ని నుండి రక్షించేది రాజ్యాంగమే**
**తెలంగాణ వ్యాప్తంగా రాజ్యాంగ చైతన్య యాత్రకు శ్రీకారం**
**ప్రజలకు అర్థమయ్యేలా భారత రాజ్యాంగాన్ని ప్రకటించాలి**
**ఎవ్వడు ఎన్ని కుట్రలు చేసినా రాజ్యాంగం ముందు తలొగ్గాల్సిందే : డాక్టర్ బరిగెల శివ**

హైదరాబాద్ జై భీమ్ డెస్క్

భారత రాజ్యాంగాన్ని మనందరం క్రమశిక్షణతో కాపాడుకుంటే భారత రాజ్యాంగం దేశాన్ని కాపాడుతుందని డాక్టర్ బరిగెల శివ పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లోని అశోక హోటల్‌లో నిర్వహించిన “గ్రామ గ్రామం భారత రాజ్యాంగం” యాక్షన్ ప్లానింగ్ సమావేశంలో జై భీమ్ టీవీ ఫౌండర్ ,చైర్మన్ డాక్టర్ బరిగెల శివ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారత రాజ్యాంగం దేశంలోని ప్రతి పౌరుడి జీవితానికి పునాది అని, తెలంగాణలోని ప్రతి గ్రామానికి రాజ్యాంగాన్ని అందించడం తమ లక్ష్యమని తెలిపారు. గ్రామ స్థాయి నుంచి నగర స్థాయి వరకు రాజ్యాంగ అవగాహన పెంపొందించేందుకు విస్తృత కార్యక్రమాలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. “ఈ దేశంలో ఎక్కడ చూసినా రాజ్యాంగమే కనిపిస్తుంది. పోలీస్ వ్యవస్థలో, కోర్టుల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో, ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి అడుగుకు ఆధారం భారత రాజ్యాంగమే. మనం గుడికి వెళ్లినా, చర్చికి వెళ్లినా, మసీదుకు వెళ్లినా, ఏ దేవుడిని ఆరాధించినా ఆ స్వేచ్ఛను, ఆ హక్కును కల్పించినది భారత రాజ్యాంగమే. అందుకే ప్రతి ఒక్కరికి రాజ్యాంగం అవసరం” అని ఆయన పేర్కొన్నారు. అలాగే తెలంగాణలోని ప్రతి గ్రామానికి రాజ్యాంగాన్ని చేరవేయడంతో పాటు, హైదరాబాద్ నగరంలోని 300కు పైగా జిహెచ్ఎంసి వార్డుల్లో కూడా రాజ్యాంగ అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, ప్రజల చేతుల్లోకి రాజ్యాంగాన్ని తీసుకెళ్లేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం దేశ ప్రజల




హక్కులు, సమానత్వం, స్వేచ్ఛ, సోదరభావానికి ప్రతీక అని, రాజ్యాంగ విలువలు ప్రతి ఇంటికి చేరినప్పుడే నిజమైన ప్రజాస్వామ్యం బలపడుతుందని అన్నారు.“ప్రతి గ్రామంలో రాజ్యాంగం..

ప్రతి వార్డులో రాజ్యాంగం...

ప్రతి ఇంటిలో రాజ్యాంగం...

ప్రతి మనసులో రాజ్యాంగం...

అదే మన లక్ష్యం, అదే సామాజిక న్యాయానికి మార్గం.”

అని డాక్టర్ బరిగెల శివ పిలుపునిచ్చారు.

# ఆపదలో ప్రాణదాతగా ఖాకీ..





**రైతు దంపతులను కాపాడిన హసన్‌పర్తి సీఐ ఆకునూరి మహేందర్**
**రైతుల సమస్యలు తెలుసుకునే పర్యటనలో మానవత్వం చాటిన సీఐ**
**రోడ్డుపై రక్తసిక్తంగా పడివున్న దంపతులను స్వయంగా ఆసుపత్రికి తరలించిన పోలీస్ అధికారి**
**క్షణం ఆలస్యం చేయకుండా స్పందించి ప్రాణాలు కాపాడిన సీఐ మహేందర్**


హన్మకొండ జిల్లా/హసన్‌పర్తి, 22 మే 2026(జై భీమ్ క్రైమ్ న్యూస్)

హసన్‌పర్తి మండలంలో ఖాకీ దుస్తుల వెనుక దాగి ఉన్న మానవత్వానికి నిదర్శనంగా నిలిచే ఘటన చోటుచేసుకుంది. ప్రజల భద్రత కోసం నిరంతరం విధులు నిర్వర్తించే పోలీస్ అధికారులు ఆపదలో ఎంత వేగంగా స్పందిస్తారో హసన్‌పర్తి సీఐ ఆకునూరి మహేందర్ మరోసారి నిరూపించారు. ప్రమాదంలో రోడ్డుపై రక్తసిక్తంగా పడివున్న రైతు దంపతులను చూసి క్షణం ఆలస్యం చేయకుండా స్పందించి వారికి ప్రాణదాతగా నిలిచారు. గంటూరుపల్లి గ్రామపంచాయతీలో రైతులతో సమావేశం నిర్వహించి వారి సమస్యలు తెలుసుకుని తిరుగు ప్రయాణంలో ఉన్న సీఐ మహేందర్, ఓఆర్ఆర్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదాన్ని గమనించారు. అదే సమయంలో ఏనుమాముల మార్కెట్‌కు వెళ్లి మిర్చి కొనుగోలు చేసి ఎక్సెల్ ద్విచక్రవాహనంపై గంటూరుపల్లికి తిరిగి వస్తున్న మడిపల్లి పద్మ, వెంకటస్వామి దంపతులకు ఊహించని ప్రమాదం ఎదురైంది. పద్మ కట్టుకున్న చీర అకస్మాత్తుగా బండి వెనుక చక్రంలో ఇరుక్కుపోవడంతో వాహనం అదుపుతప్పి ఇద్దరూ రోడ్డుపై బలంగా పడిపోయారు. ప్రమాద తీవ్రతతో దంపతులిద్దరూ గాయాలపాలై నొప్పితో విలవిల్లాడుతూ సహాయం కోసం ఎదురుచూశారు. రోడ్డుపై వెళ్తున్న పలువురు బాటసారులు ప్రమాదాన్ని చూసి ఆగినప్పటికీ, వెంటనే స్పందించి సహాయం చేసిన వ్యక్తి మాత్రం సీఐ మహేందర్. పరిస్థితి విషమంగా ఉందని గుర్తించిన ఆయన తన సిబ్బందితో కలిసి గాయపడిన దంపతులను అత్యంత జాగ్రత్తగా లేపి పోలీసు వాహనంలో ఎక్కించారు. క్షణం ఆలస్యం చేయకుండా హసన్‌పర్తి ఆసుపత్రికి తరలించి వారికి సకాలంలో వైద్యం అందేలా వైద్య సిబ్బందితో మాట్లాడి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. రైతు కుటుంబానికి చెందిన ఆ దంపతులు మార్కెట్ నుంచి తిరిగి వస్తూ ప్రమాదానికి గురికావడం స్థానికంగా చర్చనీయాంశమైంది. ఒకవైపు రైతుల సమస్యలు తెలుసుకునేందుకు గ్రామాలకు వెళ్లిన పోలీస్ అధికారి, మరోవైపు అదే రైతు కుటుంబానికి ఆపదలో అండగా నిలవడం పలువురిని భావోద్వేగానికి గురిచేసింది. “పోలీసులు కేవలం చట్ట పరిరక్షకులే కాదు.. ప్రజల ప్రాణాలను కాపాడే నిజమైన రక్షకులు కూడా” అని అక్కడి ప్రజలు అభిప్రాయపడుతున్నారు. సాధారణంగా కఠినత్వానికి ప్రతీకగా భావించే ఖాకీ దుస్తుల వెనుక ఉన్న సేవాభావం, మానవత్వం ఈ ఘటనతో మరోసారి వెలుగులోకి వచ్చింది. ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడంలో సీఐ ఆకునూరి మహేందర్ చూపిన సమయస్ఫూర్తిని చూసి రైతులు, బాటసారులు, స్థానిక యువత, ప్రజాప్రతినిధులు సైతం ప్రశంసలు కురిపిస్తున్నారు. “సలాం పోలీసన్న” అంటూ సోషల్ మీడియాలోనూ పలువురు అభినందనలు తెలియజేస్తున్నారు.

## పాము కాటుతో మహిళ మృతి.. హసన్‌పర్తి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు

హన్మకొండ, 22 మే 2026 (జై భీమ్ న్యూస్)

హసన్‌పర్తి మండలంలోని ఎల్లాపూర్ గ్రామానికి చెందిన మహిళ పాము కాటుకు గురై చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటనపై హసన్‌పర్తి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసుల వివరాల ప్రకారం, ఎల్లాపూర్ గ్రామానికి చెందిన ఎర్ర రాజు అనే ఆటో డ్రైవర్ 22-05-2026 న ఉదయం 1:00 గంటలకు హసన్‌పర్తి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు నమోదు చేశారు. ఆయన భార్య ఎర్ర పద్మ (42) గత 20 సంవత్సరాలుగా స్థానిక పేదరిక నిర్మూలన సంస్థలో ఆర్‌వీ రిసోర్స్ పర్సన్‌గా పనిచేస్తున్నారు. 20-05-2026 సాయంత్రం 5:30 గంటల సమయంలో ఇంట్లో నిద్రపోతుండగా కోబ్రా పాము ఆమె ఎడమ చేతి మణికట్టును కాటు వేసింది. వెంటనే కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్ ద్వారా ఆమెను మొదట ఎంజిఎం ఆసుపత్రికి, అనంతరం హనుమకొండలోని హరిణి ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ 22-05-2026 ఉదయం 9:40 గంటల సమయంలో ఎర్ర పద్మ మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతురాలి భర్త పోస్టుమార్టం నిర్వహించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేయడంతో, హసన్‌పర్తి స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఏ. మహేందర్ సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.




# ఐపీఎల్ టికెట్ల బ్లాక్ దందా బట్టబయలు.. నలుగురి అరెస్ట్



హైద్రాబాద్, 22 మే 2026(జై భీమ్ న్యూస్)

ఉప్పల్‌లో జరగనున్న మ్యాచ్ టికెట్ల బ్లాక్ దందాపై ఎస్ఓటీ పోలీసులు ఉక్కుపాదం మోపారు. , జట్ల మధ్య జరగనున్న మ్యాచ్‌కు సంబంధించిన టికెట్లను అధిక ధరలకు విక్రయిస్తున్న నలుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల దర్యాప్తులో రూ.1500 విలువైన టికెట్లను రూ.8 వేలకుపైగా విక్రయిస్తున్నట్లు గుర్తించారు. అంతేకాకుండా వీఐపీ బాక్స్ టికెట్లను లక్షల్లో అమ్మేందుకు ప్రయత్నిస్తున్నట్లు బయటపడింది. నగర పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసిన ఎస్ఓటీ పోలీసులు దాడులు నిర్వహించి నిందితులను పట్టుకున్నారు. వారి వద్ద నుంచి 5 డిజిటల్ టికెట్లను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితులను ఉప్పల్ పోలీసులకు అప్పగించి కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఐపీఎల్ మ్యాచ్‌ల సందర్భంగా టికెట్లను బ్లాక్‌లో విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

# “మంటలు కాదు.. మన భవిష్యత్తే కాలిపోతోంది”

**రైతులకు హృదయాన్ని కదిలించే విజ్ఞప్తి చేసిన ఏసీపీ ప్రశాంత్ రెడ్డి**
**వందల ఎకరాల్లో వ్యాపించిన మంటలు.. బూడిదైన ట్రక్కు.. ప్రాణాలకు తెగించి మంటలు ఆర్పిన పోలీసులు, రైతులు**

హన్మకొండ, 22 మే 2026(జై భీమ్ న్యూస్)



హనుమకొండ జిల్లా పరిసర గ్రామాల్లో ఇటీవల చెలరేగిన అగ్నిప్రమాదాలు స్థానిక ప్రజలను భయాందోళనకు గురిచేశాయి. మండుటెండలు, వడగాలులతో అల్లాడుతున్న సమయంలో పొలాల్లో పంట అవశేషాలకు నిప్పంటించడం వల్ల మంటలు ఒక్కసారిగా విస్తరించి వందల ఎకరాలను కబళించాయి. ఆరెపల్లి, గుంటూరుపల్లి, శంబునిపల్లి, బావుపేట గ్రామాల శివార్లలో చెలరేగిన ఈ మంటలు క్రమంగా ఊర్ల వైపు దూసుకెళ్లడంతో గ్రామస్తులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఒక దశలో గ్రామాలే అగ్నికి ఆహుతయ్యే పరిస్థితి నెలకొంది. ఈ ప్రమాదంలో ఒక ట్రక్కు పూర్తిగా మంటల్లో చిక్కుకుని బూడిదైపోయింది. పొలాల్లో నిల్వ ఉన్న గడ్డి, పంట అవశేషాలు మంటలకు ఆజ్యం పోసినట్లు మారడంతో అగ్ని మరింత వేగంగా వ్యాపించింది. మంటల ధాటికి పలు చెట్లు కాలిపోగా, రైతుల మోటార్లు, గుడిసెలు, పశువులకు ఉపయోగించే సామగ్రి కూడా దగ్ధమయ్యాయి. మంటలు వ్యాపిస్తున్న దృశ్యాలను చూసి గ్రామస్తులు భయంతో ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. చిన్నపిల్లలు సైతం లోటాలు, ముంతలతో నీళ్లు మోస్తూ మంటలు ఆర్పేందుకు ప్రయత్నించడం అక్కడి పరిస్థితి ఎంత భయానకంగా మారిందో తెలియజేసింది. గ్రామస్తులు, రైతులు, యువత కలిసి రాత్రంతా మంటలు అదుపు చేసేందుకు శ్రమించారు. పొలాల్లోకి ఫైర్ ఇంజన్లు వెళ్లలేని పరిస్థితి ఉండటంతో స్థానికులే ప్రాణాలను పణంగా పెట్టి మంటలతో పోరాడాల్సి వచ్చింది. ఈ ఘటనపై స్పందించిన ఏసీపీ ప్రశాంత్ రెడ్డి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. “రాత్రి 10:30 గంటల సమయంలో సిబ్బందితో కలిసి ఆరెపల్లి--బావుపేట శివార్లలోని పొలాల్లోకి వెళ్లాం. రైతులతో కలిసి మంటలు ఆర్పేందుకు తీవ్రంగా శ్రమించాం. పచ్చని చెట్ల కొమ్మలతో మంటలు కొడుతూ, పొగతో ఉక్కిరిబిక్కిరవుతూ రాత్రంతా పనిచేశాం. చీకట్లో ఎక్కడ బావులున్నాయో, ఎక్కడ గుంతలున్నాయో కూడా తెలియని పరిస్థితుల్లో మా సిబ్బంది ప్రాణాలకు తెగించి పనిచేశారు” అని తెలిపారు. ఈ మంటల్లో నోరు లేని ఎన్నో మూగజీవాలు, రైతులకు ఉపయోగపడే సూక్ష్మజీవులు సైతం అగ్నికి ఆహుతయ్యాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. “మన తండ్రులు, తాతలు ప్రేమగా నాటిన చెట్లు, మనల్ని భరిస్తున్న భూదేవి అన్నీ బూడిదవుతున్న దృశ్యాలు చూసి కళ్లల్లో నీళ్లు తిరిగాయి. ఆ కన్నీళ్లు కూడా మంటల వేడికి ఆవిరైపోయాయి” అంటూ భావోద్వేగానికి గురయ్యారు. పొలాల్లో మంటలు పెట్టే సంస్కృతిని వెంటనే మానుకోవాలని రైతులకు ఆయన హృదయపూర్వక విజ్ఞప్తి చేశారు. “మన పెద్దలు ఇలా చేయలేదు. ఒకప్పుడు పల్లెల్లో చల్లదనం ఉండేది.. మంచి గాలి ఉండేది. ఇప్పుడు ప్రకృతి సమతుల్యత దెబ్బతింటోంది. దీనికి ప్రధాన కారణం పొలాల్లో మంటలు పెట్టడమే” అని హెచ్చరించారు. హార్వెస్టర్ డ్రైవర్లకు సూచనలు చేస్తూ, పంట కోసేటప్పుడు కిందివరకు కోయాలని రైతులు చెప్పాలని కోరారు. పంట అవశేషాలు మిగలకుండా జాగ్రత్తలు తీసుకుంటే మంటల ప్రమాదం తగ్గుతుందని తెలిపారు. “నా రైతన్నలారా, అక్కలారా... మీ ఇష్టదైవం మీద ఒట్టు వేసి ఇకపై పొలాల్లో మంటలు పెట్టమని మాటివ్వండి. ఈ భూమిపై జీవించే హక్కు ప్రతి జీవికి ఉంది. స్వచ్ఛమైన గాలి, నీరు, పచ్చని వాతావరణాన్ని కాపాడటం మనందరి బాధ్యత” అంటూ ఏసీపీ ప్రశాంత్ రెడ్డి చేసిన విజ్ఞప్తి ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ప్రకృతిని కాపాడేందుకు పోలీస్ అధికారులు సైతం గ్రామాల్లో అవగాహన కల్పించాల్సిన పరిస్థితి రావడం పట్ల పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రైతులు, పర్యావరణ ప్రేమికులు, గ్రామస్తులు ఏసీపీ ప్రశాంత్ రెడ్డి చేసిన విజ్ఞప్తిని స్వాగతిస్తూ ఇకపై పొలాల్లో మంటలు పెట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని నిర్ణయించుకుంటున్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE సమస్యలపై సమరంగా Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా

# ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిపై నిరాధార ఆరోపణలు మానుకోవాలి : ఇనగాల వెంకట్రామ్ రెడ్డి



**వరంగల్, 22 మే 2026(జై భీమ్ న్యూస్)**

హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (కుడా) చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి బీఆర్ఎస్, బీజేపీ నాయకులపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిపై చేస్తున్న నిరాధార ఆరోపణలను వెంటనే మానుకోవాలని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధ్యతాయుతంగా పనిచేస్తూ ప్రజల అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిని ఉద్దేశపూర్వకంగా రాజకీయ వివాదాల్లోకి లాగుతున్నారని మండిపడ్డారు. అడ్డిమారి దెబ్బలో గెలిచిన నాయకుడు నాయిని కాదు.. ప్రజల ఆశీస్సులతో గెలిచి ప్రజా సేవ చేస్తున్న నాయకుడు అని స్పష్టం చేశారు. ఆలయ వ్యవహారాలకు సంబంధం లేని ఎమ్మెల్యేపై కావాలనే ఆరోపణలు చేయడం రాజకీయ కుట్రలో భాగమని పేర్కొన్నారు. కొందరు విగ్రహాల పేరుతో రాజకీయ పబ్బం గడపాలని చూస్తున్నారని ఆరోపించారు. నిజంగా పురాతన విగ్రహాలు బయటపడితే దేవాదాయ శాఖ, పురావస్తు శాఖ అధికారులకు ఎందుకు సమాచారం ఇవ్వలేదని ప్రశ్నించారు. ప్రభుత్వ భూములను పరిరక్షించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే కృషి చేస్తుంటే కొందరు రెడీమేడ్ విగ్రహాలను తీసుకొచ్చి రాజకీయ నాటకాలకు తెరలేపుతున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్, బీజేపీ కలిసి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నాయని ఆరోపించారు. కేటీఆర్ సర్వేల్లో బీఆర్ఎస్ గ్రాఫ్ పడిపోవడంతో కొత్త డ్రామాలకు శ్రీకారం చుడుతున్నారని ఇనగాల వెంకట్రామ్ రెడ్డి విమర్శించారు. నగరంలోని ఖాళీ స్థలాల్లో విగ్రహాలు ఏర్పాటు చేసి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని ఆరోపించారు. శాయంపేట హనుమాన్ ఆలయానికి ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి స్వంత ఖర్చులతో నిధులు అందించారని గుర్తుచేసిన ఆయన, ఎమ్మెల్యేకు ఉన్న భక్తి, నిబద్ధత గురించి ప్రజలకు బాగా తెలుసని పేర్కొన్నారు. "మొత్తం వ్యవహారంలో నిజమైన హనుమాన్ భక్తుడు ఒక్కరే ఉన్నారు.. మిగతా హడావుడి అంతా బీఆర్ఎస్ నేతల రాజకీయ ప్రదర్శన మాత్రమే" అని ఘాటుగా వ్యాఖ్యానించారు. రాజస్థాన్‌లో విగ్రహాలు తయారు చేయించి, వాటికి సంబంధించి సొంత పార్టీ నేతలే డబ్బులు పంపిన ఆధారాలు తమ వద్ద ఉన్నాయని ఆయన వెల్లడించారు. యువతకు చెత్త రాజకీయ సందేశాలు ఇవ్వడం మానుకోవాలని సూచించారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, అసత్య ప్రచారాలతో కాంగ్రెస్ పార్టీని, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిని దెబ్బతీయాలని చూసే ప్రయత్నాలు ఎట్టి పరిస్థితుల్లోనూ ఫలించవని ఇనగాల వెంకట్రామ్ రెడ్డి హెచ్చరించారు.

# భాష, యాస మార్చుకోకపోతే ఖబర్దార్

**వినయ్ భాస్కర్‌కు బంక సరళ యాదవ్ హెచ్చరిక**

**ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని డిమాండ్**

**భూకబ్జాల రాజకీయాలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపాటు**

**వరంగల్, 22 మే 2026(జై భీమ్ న్యూస్)**



వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిపై బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ యాదవ్ ఘాటు హెచ్చరికలు జారీ చేశారు. భాష, యాస మార్చుకోకపోతే కాంగ్రెస్ పార్టీ తరఫున తగిన బుద్ధి చెబుతామని స్పష్టం చేశారు. శుక్రవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడిన ఆమె, వినయ్ భాస్కర్ ఇటీవల చేస్తున్న వ్యాఖ్యలు రాజకీయ హద్దులు దాటుతున్నాయని మండిపడ్డారు. ప్రజాప్రతినిధులపై వ్యక్తిగత విమర్శలు చేయడం మానుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిపై చేసిన అనుచిత వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకుని ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. నగరంలోని న్యూ శాయంపేట కూడలిలో ఇటీవల చదును చేసిన స్థలాన్ని కబ్జా చేసేందుకు రాత్రికి రాత్రే హనుమాన్ విగ్రహాన్ని ప్రతిష్ఠించారని ఆమె ఆరోపించారు. అదే ప్రాంతానికి సమీపంలో ఇప్పటికే హనుమాన్ ఆలయం ఉన్నప్పటికీ, మరో విగ్రహాన్ని తీసుకొచ్చి అనవసర రాద్ధాంతం సృష్టిస్తున్నారని విమర్శించారు. మతాన్ని అడ్డుపెట్టుకుని భూకబ్జాలకు పాల్పడే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. దాస్యం వినయ్ భాస్కర్ భూకబ్జాల చరిత్ర అసెంబ్లీ వరకు అందరికీ తెలుసునని బంక సరళ యాదవ్ వ్యాఖ్యానించారు. ఆయన దండుపాలెం ముఠా పేరు వినగానే భూములే వణికిపోతున్నాయి అంటూ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ప్రజా సమస్యలపై మాట్లాడకుండా, భూముల రాజకీయాలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. వందేళ్ల చరిత్ర కలిగిన వరంగల్ సెంట్రల్ జైలును కూల్చివేసి, పక్క రాష్ట్రాల్లో భూములను తాకట్టు పెట్టింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ఆమె విమర్శించారు. "అదే డబ్బుతో వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిని అభివృద్ధి చేసి ఉంటే నిరుపేదలకు మెరుగైన వైద్యం అందేది" అని అన్నారు. సెంట్రల్ జైలు ఆవరణలో ఉన్న నల్ల పోచమ్మ గుడి, సాయిబాబా ఆలయాలను ఎలాంటి సమాచారం లేకుండా కూల్చివేసింది బీఆర్ఎస్ ప్రభుత్వమే కాదా అని ఆమె ప్రశ్నించారు. ఇప్పుడు మాత్రం మతపరమైన అంశాలను ముందుకు తెచ్చి ప్రజల్లో ఉద్రిక్తతలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రస్తుతం అధికారాన్ని కోల్పోయిన బాధలో బీఆర్ఎస్ నేతలు మతిస్థిమితం కోల్పోయి కాంగ్రెస్ నాయకులపై ఆరోపణలు చేస్తున్నారని బంక సరళ యాదవ్ ఆరోపించారు. ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారని, భవిష్యత్తులో తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

# సంస్కృత పరిశోధనలో డాక్టరేట్ అందుకున్న ధనలక్ష్మి కోమాకులు

**హన్మకొండ, 22 మే 2026(జై భీమ్ న్యూస్)**



సంస్కృత విభాగంలో విశిష్ట పరిశోధన చేసి డాక్టరేట్ అందుకున్న ధనలక్ష్మి కోమాకులను ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఘనంగా సత్కరించింది. ఈ విషయాన్ని విశ్వవిద్యాలయ రీసెర్చ్ కోఆర్డినేటర్ ఆచార్య పి. సుధాకర్ వెల్లడించారు. సంస్కృత విభాగ పరిశోధన పర్యవేక్షకులు ఆచార్య పి. వరప్రసాద మూర్తి మార్గదర్శకత్వంలో ధనలక్ష్మి కోమాకులు "తైలపాయికా ఫిరదౌసి కావ్యయోః సమీక్షాత్మకం అధ్యయనం (ఆచార్య రవ్వా శ్రీహరీ మహోదయేనాహూదితయోః)" అనే అంశంపై పరిశోధన గ్రంథాన్ని సమర్పించినట్లు తెలిపారు. ఆమె చేసిన పరిశోధనకు విశ్వవిద్యాలయం డాక్టరేట్ పట్టాను ప్రదానం చేసినట్లు పేర్కొన్నారు. డాక్టరేట్ అందుకున్న సందర్భంగా సంస్కృత విభాగ ఆచార్యులు పి. కృష్ణారావు, డాక్టర్ ఈ. మాధవి, డాక్టర్ పవన్ కుమార్, డాక్టర్ యశ్వంత్ కుమార్ రెడ్డి తదితరులు ధనలక్ష్మిని అభినందించారు. సంస్కృత భాషా సాహిత్య అభివృద్ధికి ఆమె చేసిన కృషి ప్రశంసనీయమని కొనియాడారు. ప్రస్తుతం ధనలక్ష్మి మాస్టర్జీ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో గత 18 సంవత్సరాలుగా సంస్కృత ఉపన్యాసకురాలిగా సేవలు అందిస్తున్నారు. విద్యార్థులకు సంస్కృతంపై ఆసక్తి పెంపొందించడంలో ఆమె కీలక పాత్ర పోషిస్తున్నారని సహచర అధ్యాపకులు తెలిపారు. డాక్టరేట్ అందుకున్న సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. ప్రోలారం, కళాశాల జనరల్ సెక్రటరీ సంగంరెడ్డి అచ్యుత్ రాజ్, చైర్మన్ సంగంరెడ్డి సుందర్ రాజ్‌తో పాటు అధ్యాపకులు, సిబ్బంది ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. ఆమె భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.

# అర్థశాస్త్ర విభాగంలో సుస్మితకు డాక్టరేట్

**హన్మకొండ, 22 మే 2026(జై భీమ్ న్యూస్)**



కాకతీయ యూనివర్సిటీ అర్థశాస్త్ర విభాగానికి చెందిన పరిశోధకురాలు సుస్మిత చెగ్గంకు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు యూనివర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య కట్ల రాజేందర్ ప్రకటించారు. లివింగ్ కండిషన్స్ ఆఫ్ ఫిషర్‌మెన్ – ఎ స్టడీ అనే అంశంపై సుస్మిత తన పరిశోధన గ్రంథాన్ని పూర్తి చేశారు. ఈ పరిశోధనను అర్థశాస్త్ర విభాగం రిటైర్డ్ అధ్యాపకురాలు డాక్టర్ స్వరూప రాణి పర్యవేక్షణలో నిర్వహించారు. ప్రస్తుతం డాక్టర్ సుస్మిత గవర్నమెంట్ డిగ్రీ కళాశాల రంగసాయిపేట్లో అర్థశాస్త్ర అధ్యాపకురాలిగా విధులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ సుస్మితను అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు, కళాశాల ప్రిన్సిపాల్, బోధన, బోధనేతర సిబ్బంది, కుటుంబ సభ్యులు అభినందించారు.

# అంతర్‌రాష్ట్ర దొంగలపై రైల్వే స్టేషన్లలో 24 గంటల పోలీసుల నిఘా

**వరంగల్, కాజీపేట రైల్వే స్టేషన్లలో ప్రత్యేక పోలీస్ బృందాల ఏర్పాటు**

**ఫేస్ రికగ్నిషన్, ఫింగర్ ప్రింట్స్‌తో నేరస్థుల గుర్తింపు**



**వరంగల్, 22 మే 2026(జై భీమ్ క్రైమ్ న్యూస్)**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఇటీవల ఇతర రాష్ట్రాలకు చెందిన నేరగాళ్లు ఇండ్ల చోరీలు, చైన్ స్నాచింగ్‌లకు పాల్పడుతున్న ఘటనలు పెరుగుతున్న నేపథ్యంలో పోలీసులు అప్రమత్తమయ్యారు. ముఖ్యంగా ఉత్తర భారతదేశానికి చెందిన నేరస్థులు రైలు మార్గాలను వినియోగించి వరంగల్ నగరానికి చేరుకుని చోరీలకు పాల్పడి, అనంతరం తిరిగి రైళ్ల ద్వారానే స్వస్థలాలకు చేరుకుంటున్నట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. దేశంలోని పలు రాష్ట్రాలను అనుసంధానించే కేంద్ర బిందువులుగా వరంగల్, కాజీపేట రైల్వే స్టేషన్లు మారడంతో అంతర్‌రాష్ట్ర నేరగాళ్ల కదలికలు అధికమవుతున్నాయని గుర్తించిన వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తున్నారు. చోరీలను అరికట్టడంతో పాటు నేరస్థులను ముందుగానే గుర్తించేందుకు ప్రత్యేక పోలీస్ బృందాలను రంగంలోకి దింపారు. క్రైమ్స్ అదనపు డీసీపీ బాలస్వామి, సీసీఎస్ ఏసీపీ సదయ్య ఆధ్వర్యంలో నాలుగు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. వీటిలో రెండు బృందాలు వరంగల్ రైల్వే స్టేషన్‌లో, మరో రెండు బృందాలు కాజీపేట రైల్వే స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్నాయి. ఈ బృందాలు ప్రభుత్వ రైల్వే పోలీసులు (జిఆర్పీ), రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ (ఆర్పీఎఫ్) సహకారంతో 24 గంటల పాటు నిఘా కొనసాగిస్తున్నాయి. ఉత్తర భారతదేశంతో పాటు వివిధ రాష్ట్రాల నుంచి వచ్చే రైళ్లలో ప్రయాణించే అనుమానితులను ప్రత్యేక బృందాలు క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నాయి. అనుమానాస్పదంగా కనిపించే ప్రయాణికుల పూర్తి వివరాలను సేకరించడంతో పాటు వారి సామగ్రిని కూడా పరిశీలిస్తున్నారు. ఇందులో భాగంగా అనుమానితుల వేలిముద్రలు, ముఖచిత్రాలను ఫేస్ రికగ్నిషన్ సాంకేతికతతో పరిశీలించి, దేశవ్యాప్తంగా ఉన్న నేరస్థుల డేటాబేస్‌తో అనుసంధానం చేస్తున్నారు. పోలీసులు వినియోగిస్తున్న అత్యాధునిక సాంకేతిక పరికరాల ద్వారా అనుమానిత వ్యక్తి గతంలో ఏదైనా నేరానికి పాల్పడినట్లయితే క్షణాల్లోనే పూర్తి సమాచారం పోలీసులకు అందుతోంది. ఈ తనిఖీల్లో నేర చరిత్ర ఉన్నట్లు తేలితే వెంటనే సంబంధిత వ్యక్తులను అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలిస్తున్నారు. ఇదే సమయంలో అనుమానితుల పూర్తి వివరాలను రికార్డుల రూపంలో భద్రపరుస్తున్నారు. ప్రతి బృందంలో నలుగురు సభ్యులు ఉండగా, షిఫ్ట్‌ల వారీగా విధులు నిర్వహిస్తూ రాత్రింబవళ్లు తనిఖీలు కొనసాగిస్తున్నారు. అంతర్‌రాష్ట్ర దొంగలకు చెక్ పెట్టేందుకు వరంగల్ కమిషనరేట్ పోలీసులు అమలు చేస్తున్న ఈ ప్రత్యేక నిఘా వ్యవస్థ ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది.

# వరంగల్ కమిషనరేట్‌లో భారీగా పోలీసు సిబ్బంది బదిలీలు




**వరంగల్, 22 మే 2026(జై భీమ్ క్రైమ్ న్యూస్)**

సన్ ప్రీత్ సింగ్ ఆధ్వర్యంలోని వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో భారీ స్థాయిలో పోలీసు సిబ్బంది బదిలీలు చోటుచేసుకున్నాయి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం కాలపరిమితి పూర్తి చేసిన సిబ్బందికి అధికారులు కౌన్సిలింగ్ నిర్వహించి, వారి ఎంపికల ఆధారంగా వివిధ పోలీస్ స్టేషన్లకు కొత్త పోస్టింగ్‌లు కేటాయించారు. ఈ బదిలీలలో మొత్తం 15 మంది అసిస్టెంట్ సబ్‌ఇన్‌స్పెక్టర్లు (ఏఎస్ఐలు), 116 మంది హెడ్ కానిస్టేబుళ్లు, 47 మంది పోలీస్ కానిస్టేబుళ్లు ఉన్నారు. వీరిని కమిషనరేట్ పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్లకు బదిలీ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఏఎస్ఐల బదిలీలు..... ఐ. నాగమణి, జే. రాధమ్మ, బి. శ్రీలత, కె. లక్ష్మణమూర్తి, కె. రామదేవి, ఏ. సునీత, వి. సువర్ణ, జి. ప్రవీణ్, పి. వెంకటేశ్వరరావు, పి. సుదర్శన్, ఐ. యాకా లక్ష్మి, ఆర్.వి. నారాయణ, జి. స్వరూపారాణి, ఆశాబీ, ఎం. శ్రీధర్, టి. కట్టస్వామిలను వివిధ పోలీస్ స్టేషన్లకు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కానిస్టేబుళ్ల బదిలీలు.... పి. రాజయ్య, కె. తిరుపతి గౌడ్, జి. జనార్ధన్, జి. మహేందర్, బి. శ్రీనివాస్, ఎస్.కె. మొబిన్, సీహెచ్. విష్ణువర్ధన్, సీహెచ్. తిరుపతి, జె. కొమురయ్య, ఎస్. శ్రీనివాస్, ఎం. సుభాష్, వి. వెంకుగోపాల్, ఎ. హరికృష్ణ, ఈ. వీరేందర్, కె. అశోక్, టి. సంపత్, ఎస్. మహేందర్, కె. రమేష్, ఎన్. కిషోర్, జె. మోహన్, కె. రవి, బి. సతీష్ కుమార్, జి. మహేందర్, వల్లె కిరణ్ కుమార్, రమేష్ చెక్కటి, పి. శ్యామ్ కుమార్ తదితరులను బదిలీ చేశారు. హెడ్ కానిస్టేబుళ్ల బదిలీలు... ఏ. బాబు రావు, బి. అనిల్ కుమార్, టి. సుదర్శన్ రెడ్డి, ఎస్. జవాహర్, జె. అశోక్, సి. రమేష్, ఎం. నాగేశ్, కె. శ్రీనివాస్, బి. రాజు, ఎం. శ్రీనివాస్, ఎం. రమేష్, ఎస్. మహ్మద్, ఎం. బిగ్, పి. ప్రభాకర్, ఎస్. వినోద్, కె. వీరస్వామి, బి. నవీన్ రెడ్డి, కె. వరప్రసాద్, ఆర్. రవికుమార్, ఎం. దినేష్, ఎం. రాజు, ఎం. బిగ్, ఎస్. రవీందర్, కె. విజయ్ కుమార్, ఆర్. అనిల్ కుమార్ తదితర హెడ్ కానిస్టేబుళ్లను కూడా వివిధ స్టేషన్లకు బదిలీ చేశారు. సంబంధిత అధికారులు వెంటనే రిలీవ్ చేసి కొత్త పోస్టింగ్ ప్రాంతాల్లో విధుల్లో చేరాలని కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు.

# కార్పొరేట్ కాలేజీల్లో ఉచిత ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**ములుగు, 22 మే 2026(జై భీమ్ న్యూస్)**

2026–27 విద్యా సంవత్సరానికి కార్పొరేట్ ఇంటర్మీడియట్, ఎంసెట్ కళాశాలల్లో ఉచిత ప్రవేశాల కోసం అర్హులైన విద్యార్థుల నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కొమురయ్య తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివి 10వ తరగతిలో 7.0 జిపిఎ లేదా అంతకంటే ఎక్కువ మార్కులు సాధించిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, మైనారిటీ, వికలాంగ విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. మెరిట్ ఆధారంగా సీజీజి ఆన్‌లైన్ ఆటోమేటిక్ సిస్టమ్ ద్వారా ప్రవేశాలు కల్పించబడతాయని తెలిపారు. అర్హులైన విద్యార్థులు ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తుల చివరి తేదీ జూన్ 5 కాగా, జూన్ 10న సెలక్షన్ ప్రక్రియ నిర్వహించబడుతుందని తెలిపారు. జూన్ 12న సర్టిఫికెట్ వెరిఫికేషన్ జరుగుతుందని పేర్కొన్నారు. దరఖాస్తుకు కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు, ఎస్ఎస్సీ మార్కుల మెమో, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, బ్యాంక్ పాస్‌బుక్, స్టడీ సర్టిఫికెట్లు తదితర పత్రాలు సమర్పించాలని అధికారులు సూచించారు.



# ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికతో ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలు : మంత్రి సీతక్క

**ప్రీ ప్రైమరీ నుంచి ఇంటర్ వరకు విద్యార్థులకు బ్రేక్‌ఫాస్ట్ పథకం అమలు**

**ములుగు, 22 మే 2026(జై భీమ్ న్యూస్)**

ములుగు జిల్లాలో ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తోందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలిపారు. ప్రతి ఇంటికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు చేరేలా అధికారులు కృషి చేయాలని, అన్ని పథకాల అర్హుల జాబితాను వెంటనే సిద్ధం చేయాలని ఆదేశించారు. శుక్రవారం ములుగు జిల్లా కేంద్రంలోని లీలా గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు అధ్యక్షతన నిర్వహించిన జిల్లా స్థాయి "ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక" సమావేశానికి మంత్రి సీతక్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాష్ట్ర గేయం "జయ జయహే తెలంగాణ" ఆలపనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక ద్వారా గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిలో ప్రజల సమస్యలను గుర్తించి పరిష్కరించే చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించడం ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, మహాలక్ష్మి పథకం కింద రూ.500కే గ్యాస్ సిలిండర్, గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, సన్నరకం వడ్లకు బోనస్, చేయూత పెన్షన్లు, కళ్యాణలక్ష్మి--షాదీ ముబారక్, వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ చీరలు, కొత్త రేషన్ కార్డుల మంజూరు వంటి పథకాలను ప్రభుత్వం పారదర్శకంగా అమలు చేస్తోందన్నారు. జూన్ రెండో తేదీ నుంచి రెండో విడత ఇందిరమ్మ ఇండ్లు, కొత్త పెన్షన్ల మంజూరు చేపడతామని వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా ములుగు నియోజకవర్గానికే అత్యధిక ఇందిరమ్మ ఇండ్లు కేటాయించామని తెలిపారు. ములుగు జిల్లాలో కొత్తగా 38 వేలకుపైగా పెన్షన్లు అందించనున్నట్లు ప్రకటించారు. విద్యారంగంలో కీలక నిర్ణయాలు తీసుకుంటున్నామని పేర్కొంటూ ప్రీ ప్రైమరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులకు బ్రేక్‌ఫాస్ట్ పథకం అమలు చేయనున్నట్లు తెలిపారు. రోజు విడిచి రోజు రాగి జావ, వేడి పాలు అందించనున్నట్లు వెల్లడించారు. అలాగే ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని విస్తరిస్తామని, దివ్యాంగ విద్యార్థులకు మోటరైజ్డ్ వాహనాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా ద్వారా ప్రతి కుటుంబానికి భద్రత కల్పిస్తామని తెలిపారు. పంట వైవిధ్యీకరణ, సహజ సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తామని పేర్కొన్నారు. జిల్లాలో ధాన్యం కొనుగోలులో ఎలాంటి ఇబ్బందులు లేవని, రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ములుగు జిల్లా యువత కోసం 80 నుంచి 100 వరకు ప్రభుత్వ, ప్రైవేట్, బహుళజాతి సంస్థలతో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు తెలిపారు. పదో తరగతి ఫలితాల్లో ములుగు జిల్లా రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలవడం గర్వకారణమని అన్నారు. గ్రామాలు పరిశుభ్రంగా ఉండేలా సర్పంచులు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. మహిళా సాధికారతకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, మే 25 నుంచి మహిళా వారోత్సవాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క స్త్రీనిధి ద్వారా 112 మహిళా సంఘాలకు రూ.2.25 కోట్ల చెక్కులు, బ్యాంక్ లింకేజీ ద్వారా 175 మహిళా సంఘాలకు రూ.16.15 కోట్ల ఆర్థిక సాయం, మున్సిపల్ మెప్మ సంఘాలకు రూ.2.02 కోట్ల చెక్కులు పంపిణీ చేశారు. అలాగే 140 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులు, 14 మందికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, ఎస్పీ సుధీర్ రామ్నాద్ కేకన్, ఐటీడీఏ పీఓ లెనిన్ వత్సల్ టోప్పో, అదనపు కలెక్టర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు, సర్పంచులు, మహిళా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.





# భద్రకాళి బండ్‌పై మళ్లీ స్టార్ గెజింగ్ కార్యక్రమం ప్రారంభం

**వరంగల్, 22 మే 2026(జై భీమ్ న్యూస్)**




నగరంలోని భద్రకాళి బండ్‌పై టెలిస్కోపులతో నిర్వహించే స్టార్ గెజింగ్ (నక్షత్ర వీక్షణ) కార్యక్రమం నేటి నుండి మళ్లీ ప్రారంభమైనట్లు ఇస్రో స్పేస్ ట్యూటర్ శశాంక్ భూపతి తెలిపారు. మూడు నెలల క్రితం కుడా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించగా, దేశవ్యాప్తంగా స్పేస్ లవర్స్ దృష్టిని ఆకర్షించింది. గత కార్యక్రమంలో వేలాది మంది విద్యార్థులు, అంతరిక్ష ఔత్సాహికులు శక్తివంతమైన టెలిస్కోపుల ద్వారా నక్షత్రాలు, గ్రహాలను వీక్షించారు. అయితే అధిక రద్దీ కారణంగా చాలామంది వీక్షించలేకపోవడంతో సోషల్ మీడియాలో కార్యక్రమాన్ని మళ్లీ నిర్వహించాలని డిమాండ్ వ్యక్తమైంది. ఈ నేపథ్యంలో భద్రకాళి ట్యాంక్ బండ్‌పై ఈ నెల 22వ తేదీ నుంచి జూన్ 2వ తేదీ పౌర్ణమి వరకు ప్రతిరోజూ సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు స్టార్ గెజింగ్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు శశాంక్ భూపతి వెల్లడించారు. గతంలో అవకాశం కోల్పోయిన విద్యార్థులు, అంతరిక్షంపై ఆసక్తి కలిగిన వారు ఈ వేసవి సెలవులను సద్వినియోగం చేసుకొని కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన సూచించారు.

# పూర్వ విద్యార్థుల సమావేశాలతో విశ్వవిద్యాలయ ప్రతిష్ఠ పెరుగుతుంది

**కేయూ వీసీ ఆచార్య ప్రతాప్ రెడ్డి**




**హన్మకొండ, 22 మే 2026(జై భీమ్ న్యూస్)**

పూర్వ విద్యార్థుల సమావేశాల ద్వారా విశ్వవిద్యాలయ ప్రతిష్ఠ మరింత పెరుగుతుందని కాకతీయ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్  అన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయం అర్థశాస్త్ర విభాగం 1978-80 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన ప్రసంగించారు. విశ్వవిద్యాలయ స్వర్ణోత్సవ సంబరాల సందర్భంగా పూర్వ విద్యార్థుల సమావేశం నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. విశ్వవిద్యాలయ పూర్వ వైభవాన్ని తిరిగి తీసుకురావడంలో అందరూ కలిసి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఉపాధ్యాయులు -విద్యార్థుల మధ్య సత్సంబంధాలు అత్యంత అవసరమని తెలిపారు. విశ్వవిద్యాలయంలో సిలబస్‌లలో విస్తృత మార్పులు చేపడుతున్నామని, స్వర్ణోత్సవ వేడుకల తొలి సంవత్సరంలో అకాడమిక్ అభివృద్ధిపై, రెండో సంవత్సరంలో మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని వెల్లడించారు. నియామకాల ప్రక్రియపై కూడా ప్రత్యేక శ్రద్ధ పెట్టినట్లు తెలిపారు. గౌరవ అతిథిగా పాల్గొన్న  మాట్లాడుతూ, కాకతీయ విశ్వవిద్యాలయం దేశానికి దిశానిర్దేశం చేసిన గొప్ప విద్యాసంస్థగా నిలిచిందన్నారు. విశ్వవిద్యాలయం స్మారక ఉపన్యాసాల రూపంలో మరింత ముందుకు రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఆచార్యులు పాల్గొన్నారు. విభాగాధిపతి  విభాగ పురోగతిని వివరించారు. కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపులో పూర్వ విద్యార్థులు ముఖ్య అతిథులను శాలువాలు, జ్ఞాపికలతో సత్కరించారు.

# లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించే ఆసుపత్రులు, స్కానింగ్ సెంటర్లపై కఠిన చర్యలు

**ఖచ్చితమైన సమాచారం అందించిన వారికి రూ.50 వేల ప్రోత్సాహక బహుమతి**

**జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి**





**హన్మకొండ, 22 మే 2026 (జై భీమ్ న్యూస్)**

చట్టవిరుద్ధంగా లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించే ఆసుపత్రులు, స్కానింగ్ సెంటర్లపై పటిష్ట నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో పీసీపీఎన్‌డీటీ చట్టం అమలుపై జిల్లా అప్రాప్రియేట్ అథారిటీ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించబడింది. ఈ సందర్భంగా జిల్లాలో ఇప్పటివరకు ఎన్ని ఆసుపత్రులు, స్కానింగ్ సెంటర్లలో తనిఖీలు నిర్వహించారో, ఎలాంటి చర్యలు చేపట్టారో, బాలికల లింగ నిష్పత్తి తక్కువగా ఉన్న మండలాల పరిస్థితి ఏమిటో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అల్లం అప్పయ్య ను అడిగి వివరాలు తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చట్టవిరుద్ధంగా లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించే వారిపై పీసీపీఎన్‌డీటీ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించే ఆసుపత్రులు, స్కానింగ్ సెంటర్లపై రహస్య డీకాయ్ ఆపరేషన్లు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. అక్రమ లింగ నిర్ధారణ పరీక్షలపై సమాచారం అందించేందుకు ప్రజలు 6300030940 నంబర్‌కు లేదా 104, 1098, 181 టోల్ ఫ్రీ నంబర్లకు ఫిర్యాదు చేయాలని విజ్ఞప్తి చేశారు. గర్భ విచ్ఛిత్తి కోసం అక్రమంగా వినియోగించే కిట్లను విక్రయించే మెడికల్ షాపులపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని సూచించారు. లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించే ఆసుపత్రులు, స్కానింగ్ సెంటర్లకు సంబంధించిన ఖచ్చితమైన సమాచారాన్ని అందించే వారికి రూ.50 వేల ప్రోత్సాహక బహుమతి అందజేయనున్నట్లు ప్రకటించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఇప్పటికే బాలికలు ఉన్న గర్భిణీలపై ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని, అనుమానాస్పద గర్భ విచ్ఛిత్తి ఘటనలపై అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా రెండవ అదనపు సీనియర్ సివిల్ జడ్జి ఎస్. చందన మాట్లాడుతూ సంబంధిత శాఖలతో కలిసి రహస్య తనిఖీలు నిర్వహించేందుకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని సూచించారు. గర్భిణీలతో పాటు వారి కుటుంబ సభ్యులు, సన్నిహితుల ద్వారా కూడా లింగ నిర్ధారణ పరీక్షలు, అక్రమ గర్భ విచ్ఛిత్తులపై సమాచారం సేకరించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి విశ్వజ, కమిటీ సభ్యులు నీతా పనిభట్, సీసీఆర్‌బీ ఇన్స్పెక్టర్ మల్లయ్య, ప్రోగ్రామ్ అధికారి రూబీనా అఫ్రోజ్, డెమో అశోక్ రెడ్డి, మిషన్ శక్తి కోఆర్డినేటర్ కళ్యాణి, హెల్త్ సూపర్వైజర్ పద్మజ తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ శాఖలో భారీ బదిలీలు..

**హనుమకొండ ఆర్డీవోగా ఎన్. నిర్మల నియామకం**

**రెవెన్యూ శాఖలో అధికారుల బదిలీలు**

**తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ**




**హైద్రాబాద్, 22 మే 2026 (జై భీమ్ న్యూస్)**

తెలంగాణ ప్రభుత్వం రెవెన్యూ శాఖలో పలువురు అదనపు కలెక్టర్లు, స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్లు, డిప్యూటీ కలెక్టర్ల బదిలీలు, పోస్టింగ్‌లకు సంబంధించిన ఉత్తర్వులను జారీ చేసింది. రెవెన్యూ (సర్వీసెస్-1) శాఖ జి.ఓ.ఆర్.టి. నెం.283 ద్వారా ఈ బదిలీలను ప్రకటించారు. ఈ ఉత్తర్వుల ప్రకారం వరంగల్ అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా పనిచేస్తున్న గట్టు సంధ్యారాణి ను నిర్మల్ అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా బదిలీ చేయగా, నిర్మల్ అదనపు కలెక్టర్‌గా ఉన్న ఎల్. కిషోర్ కుమార్ ను వరంగల్ అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా నియమించారు. హనుమకొండ ఆర్డీవోగా ఎన్. నిర్మల ను ప్రభుత్వం నియమించింది. ప్రస్తుతం ఆమె డాక్టర్ ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీ ఐటీలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌గా డిప్యూటేషన్‌పై విధులు నిర్వహిస్తున్నారు. అలాగే రాథోడ్ రమేష్ ను హనుమకొండ ఆర్డీవో పదవి నుంచి నిర్మల్ డీఆర్వోగా బదిలీ చేశారు. ఆర్.వి. రాధాబాయి కి ఘన్‌పూర్ స్టేషన్ ఆర్డీవోగా పోస్టింగ్ ఇచ్చారు. ఇక మహబూబాబాద్ డీఆర్వోగా టీవీవీ నాగలక్ష్మిని, సిద్దిపేట డీఆర్వోగా డి. నాగరాజమ్మను, నల్గొండ డీఆర్వోగా ఆర్. దశరథ్‌ను నియమించారు. మెద్చల్ మల్కాజిగిరి డీఆర్వోగా మాలతి సముద్రాలను, సూర్యాపేట డీఆర్వోగా డి. ప్రేమ్‌రాజ్‌ను ప్రభుత్వం నియమించింది. ఖమ్మం డీఆర్వోగా చి. రామమూర్తి, హైదరాబాద్ డీఆర్వోగా కనకం స్వర్ణలత, మహబూబ్‌నగర్ డీఆర్వోగా అల్లం నిర్మల నియమితులయ్యారు. ఈ బదిలీలు తక్షణమే అమల్లోకి వస్తాయని ప్రభుత్వం స్పష్టం చేసింది. సంబంధిత అధికారులు రిలీవ్ మరియు జాయినింగ్ తేదీలను ప్రభుత్వానికి తెలియజేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# యువతే భవిష్యత్‌కు దారిదీపం : అడిషనల్ కలెక్టర్ రవి

**హనుమకొండలో ఘనంగా యూత్ లీడర్‌షిప్ సమ్మిట్ నిర్వహణ**

**హన్మకొండ, 22 మే 2026(జై భీమ్ న్యూస్)**

యువతే భవిష్యత్‌కు దారిదీపమని హనుమకొండ అడిషనల్ కలెక్టర్ రవి అన్నారు. ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న యువజన, క్రీడల వారోత్సవాల్లో భాగంగా బుధవారం హనుమకొండ యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో "యూత్ లీడర్‌షిప్ సమ్మిట్ -- లీడ్ విత్ విజన్, ఇన్‌స్పైర్ ది ఫ్యూచర్" కార్యక్రమాన్ని హనుమకొండ జేఎన్ఎస్ స్టేడియంలో ఘనంగా నిర్వహించారు. హనుమకొండ యువజన క్రీడా అధికారి కొత్త ప్రశాంత్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అడిషనల్ కలెక్టర్ రవి హాజరై మాట్లాడారు. యువతలో నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యత పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. యువత లక్ష్యసాధన దిశగా కృషి చేస్తూ సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న యువజన కార్యక్రమాలు యువతలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన యూత్ పార్లమెంట్, పెయింటింగ్ పోటీలలో యువత ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. యువజన సమస్యలు, సామాజిక అంశాలపై యూత్ పార్లమెంట్‌లో విద్యార్థులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేయగా, పెయింటింగ్ పోటీల్లో సృజనాత్మకతను చాటారు. జాతీయ యువజన అవార్డు గ్రహీతలు మండల పరశురాములు, గంగోజుల నరేష్, ఆకులపల్లి మధు హాజరై యువతకు ప్రేరణాత్మక సందేశాలు ఇచ్చారు. లక్ష్యంతో ముందుకు సాగితే ప్రతి యువకుడు సమాజానికి ఆదర్శంగా నిలవగలడని వారు పేర్కొన్నారు. ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ మల్లయ్య ప్రభుత్వ ఉపాధి అవకాశాలు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలపై యువతకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమానికి ప్రొఫెసర్ ఎర్రగట్టు స్వామి సమన్వయకర్తగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ హనుమకొండ ఇంచార్జి నయీమ్, డీఎస్ఏ కోచ్‌లు, స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ సిబ్బంది, మహిళలు, యువకులు, విద్యార్థులు, క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# జాతీయ స్థాయిలో తెలంగాణ పోలీసుల సత్తా

**ఆల్ ఇండియా పోలీస్ బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్ పోటీల్లో 12 పతకాలు సాధన**

**విజేతలను అభినందించిన డీజీపీ సి.వి. ఆనంద్**



**హైద్రాబాద్, 22 మే 2026 (జై భీమ్ న్యూస్)**

ఉత్తరప్రదేశ్‌లోని లక్నోలో మే 9 నుంచి 13 వరకు నిర్వహించిన 2వ ఆల్ ఇండియా పోలీస్ బ్యాడ్మింటన్ క్లస్టర్ చాంపియన్‌షిప్ 2025–26 (జీఓస్ ఁ ఎన్‌జీఓస్) పోటీల్లో తెలంగాణ పోలీస్ క్రీడాకారులు అద్భుత ప్రతిభ కనబర్చి రాష్ట్రానికి కీర్తి తీసుకువచ్చారు. ఈ పోటీల్లో తెలంగాణ పోలీస్ జట్టు మొత్తం 12 పతకాలు సాధించింది. వీటిలో ఒక స్వర్ణం, నాలుగు రజతాలు, ఏడు కాంస్య పతకాలు ఉన్నాయి. ఈ సందర్భంగా తెలంగాణ డీజీపీ సి.వి. ఆనంద్ శుక్రవారం తన కార్యాలయంలో విజేతలను అభినందించారు. బ్యాడ్మింటన్ విభాగంలో ఆర్బీవీఆర్ఆర్ తెలంగాణ పోలీస్ అకాడమీకి చెందిన ట్రైనీ డీఎస్పీలు నేహా పురోహిత్ మరియు పీ. లతీఫా ఆశా మహిళల ఓపెన్ డబుల్స్ విభాగంలో స్వర్ణ పతకాన్ని సాధించారు. పీ. లతీఫా ఆశా మహిళల సింగిల్స్, మిక్స్‌డ్ డబుల్స్ విభాగాల్లో మరో రెండు రజత పతకాలు గెలుచుకున్నారు. మిక్స్‌డ్ డబుల్స్‌లో హైదరాబాద్ సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్ ఏసీపీ కొత్తకిషన్ రావు ఆమెతో జత కట్టారు. అలాగే గ్రేహౌండ్స్ ఏసీపీ మాచా శ్రీనివాసరావు మరియు నార్కోటిక్స్ హైదరాబాద్ ఏసీపీ పెండ్యాల శ్రీనివాస్ 45 ప్లస్ పురుషుల డబుల్స్ విభాగంలో రజత పతకం సాధించారు. కాంస్య పతకాల్లో ట్రాఫిక్ హైదరాబాద్ ఏసీపీ దేవినేని ధనలక్ష్మి, మాచా శ్రీనివాసరావు జంట 45 ప్లస్ మిక్స్‌డ్ డబుల్స్ విభాగంలో విజయం సాధించగా, మల్కాజిగిరి వనస్థలిపురం ఏసీపీ పి. కాశిరెడ్డి, హుజూరాబాద్ డీఎస్పీ వశంశెట్టి మాధవి 40 ప్లస్ మిక్స్‌డ్ డబుల్స్ విభాగంలో కాంస్య పతకం గెలుచుకున్నారు. టేబుల్ టెన్నిస్ విభాగంలో కూడా తెలంగాణ పోలీస్ జట్టు సత్తా చాటింది. ట్రాఫిక్ వెస్ట్ జోన్ ఏసీపీ కట్టా హరిప్రసాద్, డీఎస్పీ వశంశెట్టి మాధవి జంట 50 ప్లస్ మిక్స్‌డ్ డబుల్స్ విభాగంలో రజత పతకం సాధించారు. ఈ సందర్భంగా ఐజీ స్పోర్ట్స్ డాక్టర్ గజారావు భూపాల్, క్రీడాకారులు, కోచ్‌లు, స్పోర్ట్స్ అధికారులు, జట్టు మేనేజర్లు డీజీపీని కలిసి అభినందనలు అందుకున్నారు. మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో జరిగిన ఇండియా ఓపెన్ షూటింగ్ పోటీల్లో మాస్టర్స్ విభాగంలో కాంస్య పతకం సాధించిన ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ ఇన్‌స్పెక్టర్ బి. జేమ్స్ బాబు ను కూడా డీజీపీ ప్రత్యేకంగా అభినందించారు. జాతీయ స్థాయిలో తెలంగాణ పోలీసులకు గుర్తింపు తీసుకువచ్చిన క్రీడాకారులు, కోచ్‌లు, స్పోర్ట్స్ అధికారుల కృషిని డీజీపీ ప్రశంసించారు.

# అనుమతులు లేకుండా నడుస్తున్న రేసోనేన్స్ కళాశాలలపై వెంటనే చర్యలు తీసుకోవాలి






**"మా కళాశాల గురించి ఏం రాసుకుంటారో రాసుకోండి"**

**మీడియాపై కాలేజీ సిబ్బంది నిర్లక్ష్య వైఖరి**

**ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ విద్యను వ్యాపారంగా మారుస్తున్నారని డీఎస్‌ఏ ఆరోపణ**

**రేసోనేన్స్ కళాశాలలపై చర్యలు తీసుకోకపోవడానికి గల ఆంతర్యం ఏమిటి..?**

**డీఎస్‌ఏ జిల్లా కన్వినర్ ఉప్పుల శివ**

**హనుమకొండ / జై భీమ్ న్యూస్ :**

హనుమకొండ జిల్లా కేంద్రంలో ప్రభుత్వ అనుమతులు లేకుండా నడుస్తున్న రేసోనేన్స్ జూనియర్ కళాశాలలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డెమోక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ (డీఎస్‌ఏ) నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు హనుమకొండ జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా డీఎస్‌ఏ జిల్లా కన్వినర్ ఉప్పుల శివ మాట్లాడుతూ, రేసోనేన్స్ జూనియర్ కళాశాలలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు లేని బ్రాంచిలను నిర్వహిస్తూ విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్నాయని తీవ్ర ఆరోపణలు చేశారు. విద్యను పవిత్రమైన సేవగా కాకుండా పూర్తిగా వ్యాపారంగా మార్చి లక్షల రూపాయల ఫీజులు వసూలు చేస్తూ తల్లిదండ్రులను ఆర్థికంగా దోచుకుంటున్నారని మండిపడ్డారు. ఇంటర్మీడియట్ బోర్డు అనుమతులు లేకుండానే కొన్ని బ్రాంచిలను నడుపుతున్నప్పటికీ సంబంధిత అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. విద్యార్థులను ర్యాంకుల యంత్రాలుగా మార్చి ఉదయం నుంచి రాత్రి వరకు మానసిక ఒత్తిడికి గురిచేస్తున్నారని, దీనివల్ల విద్యార్థుల మానసిక ఆరోగ్యం దెబ్బతింటోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం కళాశాలలు తగిన మౌలిక వసతులు, భద్రతా ప్రమాణాలు, అర్హత కలిగిన అధ్యాపక సిబ్బంది, అధికారిక అనుమతులు కలిగి ఉండాల్సి ఉన్నప్పటికీ కొన్ని ప్రైవేట్ కళాశాలలు వాటిని పూర్తిగా విస్మరిస్తున్నాయని తెలిపారు. ముఖ్యంగా రేసోనేన్స్ కళాశాలల విషయంలో అధికారుల నిర్లక్ష్య వైఖరి అనుమానాలకు తావిస్తోందని ఆరోపించారు. "అనుమతులు లేని బ్రాంచిలు నడుస్తున్నాయని పలుమార్లు ఫిర్యాదులు చేసినా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వెనుక కారణం ఏమిటి? అధికారులు ఎవరి ఒత్తిడికి లోనవుతున్నారు? విద్యార్థుల భవిష్యత్తు కంటే ప్రైవేట్ యాజమాన్యాల ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇస్తున్నారా?" అంటూ ఉప్పుల శివ తీవ్రంగా ప్రశ్నించారు. అలాగే కళాశాలల్లో ఫీజుల దోపిడి, హాస్టల్ , కోచింగ్ వ్యవస్థల్లో పారదర్శకత లేకపోవడం, విద్యార్థులపై అమానుష ఒత్తిడి పెంచడం వంటి అంశాలపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఇంటర్ బోర్డు అధికారులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించి అనుమతులు లేని బ్రాంచిలను వెంటనే మూసివేయాలని, నిబంధనలు ఉల్లంఘించిన యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ అంశంపై మరిన్ని వివరాల కోసం జై భీమ్ ప్రతినిధి కళాశాల సిబ్బందిని ఫోన్ ద్వారా సంప్రదించగా వారు బాధ్యతారహితంగా స్పందించినట్లు తెలిపారు. "మా కళాశాల గురించి ఏం రాసుకుంటారో రాసుకోండి... మీకు వివరాలు ఇవ్వాల్సిన అవసరం మాకు లేదు" అంటూ కాలేజీ సిబ్బంది మాట్లాడినట్లు వెల్లడించారు. ప్రజలకు సమాధానం చెప్పాల్సిన విద్యాసంస్థల ప్రతినిధులు మీడియాతో ఇలాంటి నిర్లక్ష్య ధోరణిలో వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తోందని విద్యార్థి సంఘ నాయకులు పేర్కొన్నారు. అదేవిధంగా ఈ వ్యవహారంపై స్పందన కోసం రీజినల్ జాయింట్ డైరెక్టర్ (ఆర్జేడీ), జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ (డీఐఈఓ)లకు పలుమార్లు ఫోన్ చేసినప్పటికీ ఎలాంటి స్పందన రాలేదని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన అత్యంత కీలక అంశంపై అధికారులు మౌనం పాటించడం బాధాకరమని విమర్శించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రైవేట్ విద్యాసంస్థల అక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, విద్యార్థులు , తల్లిదండ్రుల ప్రయోజనాలను కాపాడే విధంగా పారదర్శక చర్యలు చేపట్టాలని డీఎస్‌ఏ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జాషువా, శేషిదర్ తదితరులు పాల్గొన్నారు.

# కేయూసీ పరిధిలో గుర్తుతెలియని వ్యక్తి మృతి

**మృతుడి వివరాలు తెలిసిన వారు పోలీసులకు సమాచారం ఇవ్వాలి : ఇన్‌స్పెక్టర్ రవికుమార్**




**హన్మకొండ, 22 మే 2026 (జై భీమ్ న్యూస్)**

కాకతీయ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం, శుక్రవారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో కేయూ జంక్షన్ సమీపంలో ఓ గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందినట్లు డయల్-100కు సమాచారం అందింది. వెంటనే కేయూసీ పోలీస్ స్టేషన్ బ్లూ కోల్ట్స్ పెట్రోలింగ్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. మృతుడు సుమారు 40 నుంచి 43 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి ఉండగా, స్కై బ్లూ రంగు షర్ట్, బ్రౌన్ కలర్ షార్ట్ ధరించి ఉన్నాడు. కుడి చేతికి నల్లటి దారం ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ఎండ తీవ్రత కారణంగా అస్వస్థతకు గురై మృతి చెందినట్లు ప్రాథమికంగా భావిస్తున్నారు. మృతుడి జేబులో ముల్కనూర్ నుండి హనుమకొండకు సంబంధించిన ఆర్టీసీ బస్ టికెట్ లభ్యమైంది. పరిసర ప్రాంతాల్లో విచారించినప్పటికీ మృతుడి వివరాలు ఎవరూ గుర్తించలేకపోయారు. దీంతో ప్రైవేట్ అంబులెన్స్ ద్వారా మృతదేహాన్ని వరంగల్ ఎంజీఎం ఆసుపత్రి మార్చురీకి తరలించారు. మృతుడి బంధువులు లేదా వివరాలు తెలిసిన వారు 8712685004, 8712685115, 8712685089, 8712685088 నంబర్లకు సమాచారం అందించాలని కేయూసీ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఎస్. రవి కుమార్ కోరారు. మృతుడి వివరాలు తెలిసేలా సోషల్ మీడియా, వాట్సాప్ గ్రూపుల్లో ఈ సమాచారాన్ని షేర్ చేయాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

## యువతే భవిష్యత్‌కు దారిదీపం : అడిషనల్ కలెక్టర్ రవి

**హనుమకొండలో ఘనంగా యూత్ లీడర్‌షిప్ సమ్మిట్ నిర్వహణ**



**హన్మకొండ, 22 మే 2026(జై భీమ్ న్యూస్)**

యువతే భవిష్యత్‌కు దారిదీపమని హనుమకొండ అడిషనల్ కలెక్టర్ రవి అన్నారు. ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న యువజన, క్రీడల వారోత్సవాల్లో భాగంగా బుధవారం హనుమకొండ యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో "యూత్ లీడర్‌షిప్ సమ్మిట్ -- లీడ్ విత్ విజన్, ఇన్‌స్పైర్ ది ఫ్యూచర్" కార్యక్రమాన్ని హనుమకొండ జేఎన్‌ఎస్ స్టేడియంలో ఘనంగా నిర్వహించారు. హనుమకొండ యువజన క్రీడా అధికారి కొత్త ప్రశాంత్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అడిషనల్ కలెక్టర్ రవి హాజరై మాట్లాడారు. యువతలో నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యత పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. యువత లక్ష్యసాధన దిశగా కృషి చేస్తూ సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న యువజన కార్యక్రమాలు యువతలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన యూత్ పార్లమెంట్, పెయింటింగ్ పోటీలలో యువత ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. యువజన సమస్యలు, సామాజిక అంశాలపై యూత్ పార్లమెంట్‌లో విద్యార్థులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేయగా, పెయింటింగ్ పోటీల్లో సృజనాత్మకతను చాటారు. జాతీయ యువజన అవార్డు గ్రహీతలు మండల పరశురాములు, గంగోజుల నరేష్, ఆకులపల్లి మధు హాజరై యువతకు ప్రేరణాత్మక సందేశాలు ఇచ్చారు. లక్ష్యంతో ముందుకు సాగితే ప్రతి యువకుడు సమాజానికి ఆదర్శంగా నిలవగలడని వారు పేర్కొన్నారు. ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ మల్లయ్య ప్రభుత్వ ఉపాధి అవకాశాలు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలపై యువతకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమానికి ప్రొఫెసర్ ఎర్రగట్టు స్వామి సమన్వయకర్తగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ హనుమకొండ ఇంచార్జి నయీమ్, డీఎస్‌ఏ కోచ్‌లు, స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ సిబ్బంది, మహిళలు, యువకులు, విద్యార్థులు, క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఊరురా జెండా పండుగలు వరంగల్ సమావేశంలో టీఆర్ఎస్ నేతల సంకల్పం

**కార్యాచరణ సిద్ధం**




**జై భీమ్ న్యూస్ వరంగల్**

తెలంగాణ రక్షణ సేన అధ్యక్షులు కల్వకుంట్ల కవిత ఆదేశాల మేరకు వరంగల్, హన్మకొండ జిల్లాల్లోని పరకాల, నర్సంపేట, వర్ధన్న పేట, వరంగల్ (తూర్పు), వరంగల్ (పశ్చిమ) నియోజక వర్గాల ఇంచార్జీలు, జిల్లా ఇంచార్జిలతో పాటు రాష్ట్ర పార్టీ పరిశీలకుల సమావేశం శుక్రవారం బిర్లా ఓపెన్ మైండ్స్ స్కూల్ లో జరిగింది. ఈ సందర్భంగా టీఆర్ఎస్ అధినేత్రి కల్వకుంట్ల కవితమ్మ పార్టీ ఆవిర్భావ సభలో పూరించిన పాంచజన్య శంఖారావం ప్రజల్లోకి తీసుకు వెళ్ళడంతో పాటు ఊరూరా జెండా పండుగను విజయవంతం చేయాలనే సంకల్పతో పనిచేయాలని సమావేశంలో నిర్ణయించారు. గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ తో పాటు, మున్సిపాలిటీల అన్ని డివిజన్లు, నియోజవర్గ కేంద్రాలు, మండల కేంద్రం, మేజర్ గ్రామ పంచాయతీలలో కూడా జూన్ 2 నుంచి జెండా పండుగను జరపాలని, అన్ని చోట్ల పాత, కొత్త నాయకులతో సమన్వయ సమావేశాలు నిర్వహించాలని, ఇంటింటికి తిరిగి బొట్టు పెట్టడం, పాంచజన్యం ప్రజల్లోకి తీసుకెళ్లాలని వచ్చే స్థానిక ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల గుర్తింపు, మండల, గ్రామస్థాయి నాయకుల ఎంపిక తదితర సంస్థాగత నిర్మాణం అంశాలతో పాట, కేంద్ర, రాష్ట్ర ప్రజావ్యతిరేక విధానాలపై ఆందోళనలు, నిరసనలు చేస్తూ ప్రజాక్షేత్రంలో బలంగా కవితమ్మ నాయకత్వం పై విశ్వాసం కల్పించాలని పలు నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర పార్టీ పరిశీలకులు సయ్యద్ ఇస్మాయిల్, జిల్లా ఇంచార్జి నడిపెల్లి వెంకటేశ్వర రావు, సీనియర్ నాయకులు బండారి సుమన్, నియోజక వర్గాల ఇంచార్జీలు మల్లేశ్, డాక్టర్ అనిల్ కుమార్, కిషోర్, అరుణ్, రవి, పాల్గొన్నారు.

## కిడ్నీ మార్పిడిలో నిమ్స్ రికార్డు..

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

హైదరాబాద్ నగరంలోని నిజాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (నిమ్స్) యూరాలజీ విభాగం వైద్య చరిత్రలో అరుదైన మైలురాయిని అందుకుంది. ఇప్పటివరకు 2,000 కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలను విజయవంతంగా పూర్తి చేసి రికార్డు సృష్టించింది. ఈ చారిత్రక ఘనతను సాధించిన నిమ్స్ వైద్య బృందాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ఈ ఘనతతో నిమ్స్ ఆసుపత్రి.. కిడ్నీ మార్పిడులలో దక్షిణ భారతదేశంలో మొదటి స్థానంలో, దేశవ్యాప్తంగా మూడో స్థానంలో నిలిచింది. దేశంలో గుజరాత్‌లోని ఐకేడీఆర్‌సీ ప్రథమ స్థానంలో, లూధియానా క్రిస్టియన్ మెడికల్ కాలేజీ ద్వితీయ స్థానంలో ఉన్నాయి. నిమ్స్‌లో జరిగిన ఈ 2,000 ఆపరేషన్లలో 1,900 మంది (95 శాతం) రాజీవ్ ఆరోగ్యశ్రీ, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఉచితంగా కిడ్నీ మార్పిడి చేయించుకోవడం గమనార్హం. గడిచిన మూడు సంవత్సరాల నాలుగు నెలల కాలంలోనే నిమ్స్ వైద్యులు 500 కిడ్నీ మార్పిడులు పూర్తి చేశారు. కిడ్నీ బాధితులకు విశేష సేవలు అందిస్తూ, వారి పాలిట వరంగా నిలుస్తున్న నిమ్స్ వైద్య బృందానికి ముఖ్యమంత్రి ప్రశంసలు తెలిపారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుంటూ పేదలకు అత్యాధునిక వైద్యాన్ని అందించడంలో నిమ్స్ ఆదర్శంగా నిలుస్తోందని ఆయన కొనియాడారు.

# మీడియా ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేయాలి : సీఐలు మహేందర్, రవికుమార్





**ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో మీడియా కీలక పాత్ర : ఎంఆర్ఓ పూజారి కిరణ్ కుమార్**

**హసన్‌పర్తి మీడియా పాయింట్ ప్రతినిధులను సన్మానించిన అధికారులు**

**హసన్‌పర్తి, 22 మే 2026 (జై భీమ్ న్యూస్)**

హసన్‌పర్తి మండలంలో పనిచేస్తున్న పత్రికా మిత్రులు ఏర్పాటు చేసుకున్న మీడియా పాయింట్ కమిటీ ప్రతినిధులను శుక్రవారం స్థానిక సీఐ ఆకునూరి మహేందర్, కాకతీయ యూనివర్సిటీ సీఐ సుంకరి రవికుమార్ తమ తమ స్టేషన్లలో సన్మానించారు. మీడియా పాయింట్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి మొక్కలను అందించి, మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అధికారులు మీడియా బాధ్యతలపై కీలక సూచనలు చేశారు. కాకతీయ యూనివర్సిటీ సీఐ సుంకరి రవికుమార్ మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య మీడియా వారధిగా పనిచేస్తోందని అన్నారు. సమాజంలో జరుగుతున్న సమస్యలను నిష్పక్షపాతంగా ప్రజల ముందుకు తీసుకురావడంలో మీడియా పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. జర్నలిస్టులు వాస్తవాలను వెలుగులోకి తీసుకురావడంలో నిబద్ధతతో వ్యవహరించాలని సూచించారు. హసన్‌పర్తి సీఐ ఆకునూరి మహేందర్ మాట్లాడుతూ దిగజారుతున్న పత్రికా విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి జర్నలిస్టుపై ఉందన్నారు. కలం ఎప్పుడూ న్యాయం వైపు పనిచేయాలని, ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం ద్వారా మీడియా మంచి గుర్తింపు పొందాలని సూచించారు. సమాజ హితాన్ని దృష్టిలో పెట్టుకొని వార్తలను అందించాలని తెలిపారు. అనంతరం మీడియా పాయింట్ ప్రతినిధులు హసన్‌పర్తి తహసీల్దార్ పూజారి కిరణ్ కుమార్ ను కలిసి మిఠాయిలు అందించారు. తహసీల్దార్ పూజారి కిరణ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో మీడియా కీలక పాత్ర పోషిస్తోందన్నారు. ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కార మార్గాలు చూపడంలో మీడియా సహకారం అభినందనీయమని పేర్కొన్నారు. అధికారులను కలిసిన వారిలో మీడియా పాయింట్ అధ్యక్షులు ఎలుకరాజు సదానందం, ప్రధాన కార్యదర్శి గరిగె శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు రాజ్‌కుమార్, సహాయ కార్యదర్శి గొల్లె రవీందర్, కమిటీ సభ్యులు జక్కుల విజయ్, అనిల్ కాందారి, రామంచ మధుకర్, ఎండీ వాజిద్ తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి పూర్తి చేసిన మైనర్ విద్యార్థిని గర్భవతి..

**రంగారెడ్డి జిల్లాలో సంచలనం.. నిందితుడిపై పోక్సో కేసు**

**సమాజం ఎటు పోతోంది..?**

**తెలిసి తెలియని వయసులో తీసుకునే నిర్ణయాల ప్రభావమా..?**

**ఇంటర్నెట్, సోషల్ మీడియా ప్రభావమా..?**

**లేక పిల్లలపై తల్లిదండ్రుల పర్యవేక్షణ లోపమా..?**

**రంగారెడ్డి(జై భీమ్ న్యూస్)**

రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు మండలం మేడిగడ్డ గ్రామంలో జరిగిన ఈ ఘటన సమాజాన్ని ఆలోచింపజేస్తోంది. ఇటీవలే పదో తరగతి పూర్తి చేసిన ఓ గిరిజన మైనర్ విద్యార్థిని తొమ్మిది నెలల గర్భవతి అని వెలుగులోకి రావడం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. పరీక్ష ఫలితాలు వచ్చిన కొద్ది రోజులకే ఈ విషయం బయటపడటంతో గ్రామ ప్రజలు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. సమాచారం ప్రకారం, అదే గ్రామానికి చెందిన ఓ యువకుడు బాలికను మోసం చేసి గర్భం దాల్చేలా చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. విషయం బయటపడిన తర్వాత గ్రామంలో పంచాయితీలు జరిగినప్పటికీ, మైనర్ బాలికకు జరిగిన అన్యాయంపై పోలీసులు చట్టపరమైన చర్యలు చేపట్టారు. బాలిక మైనర్ కావడంతో నిందితుడిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. బాధితురాలికి రక్షణ, వైద్య సహాయం అందించేందుకు హైదరాబాద్‌లోని ప్రభుత్వ సంరక్షణ కేంద్రానికి తరలించారు. ఆందోళన కలిగిస్తున్న వాస్తవం చదువుకోవాల్సిన వయసులో ఓ బాలిక తల్లిగా మారే పరిస్థితి రావడం సమాజం ఎదుర్కొంటున్న తీవ్రమైన సమస్యలకు అద్దం పడుతోంది. పిల్లల భవిష్యత్తు, భద్రత, విద్య విషయంలో కుటుంబాలు, పాఠశాలలు, సమాజం మరింత బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని ఈ ఘటన స్పష్టం చేస్తోంది. జై భీమ్ టీవీ ప్రశ్న. “పుస్తకాలు పట్టాల్సిన చేతుల్లో పసికందులు ఎందుకు..? పరీక్షల ఫలితాల కోసం ఎదురుచూడాల్సిన వయసులో ప్రసవం కోసం ఆసుపత్రి ఎందుకు..? బాల్యాన్ని కాపాడాల్సిన బాధ్యత ఎవరిది..?” ఈ ఘటనపై పూర్తి స్థాయి దర్యాప్తు కొనసాగుతోంది. నిందితులకు కఠిన శిక్ష పడాలని, బాధిత బాలికకు న్యాయం జరగాలని స్థానికులు కోరుతున్నారు.

# రాజ్యాంగాన్ని చదవాలి.. అర్థం చేసుకోవాలి.. ఆచరించాలి

**ఓయూ ప్రొఫెసర్ గడ్డం మల్లేష్**




**హైదరాబాద్( జై భీమ్ న్యూస్)**

సోషల్ మీడియా ప్రభావంతో నేటి సమాజం వాట్సాప్ గ్రూపులకే పరిమితమైపోయిందని, కేవలం మెసేజ్‌లు పంపడం వల్ల సమాజ మార్పు రాదని ఓయూ ప్రొఫెసర్ గడ్డం మల్లేష్ అన్నారు. ప్రజల మధ్యకు వెళ్లి రాజ్యాంగ చైతన్యం కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. మహేశ్వరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించే సమావేశాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఉంటుందని, అక్కడ భారత రాజ్యాంగం, సామాజిక బాధ్యతలు, ప్రజల హక్కులపై అర్థవంతమైన చర్చలు జరుగుతాయని తెలిపారు. “అమ్మానాన్నలు మనకు జన్మనిస్తే, ఈ దేశంలో హక్కులు, స్వేచ్ఛ, సమానత్వం, గౌరవంతో జీవించే అవకాశాన్ని కల్పించింది భారత రాజ్యాంగమే” అని ఆయన పేర్కొన్నారు. రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదని,ప్రతి పౌరుడి రక్షణ కవచమని చెప్పారు. పాఠశాలల నుంచి కోర్టుల వరకు,పోలీస్ స్టేషన్ల నుంచి ప్రభుత్వ కార్యాలయాల వరకు ప్రతి వ్యవస్థకు రాజ్యాంగమే మూలాధారమని వివరించారు. రాజ్యాంగం లేకపోతే కొందరి ఇష్టమే చట్టంగా మారేదని, కానీ నేడు ప్రతి ఒక్కరికీ మాట్లాడే స్వేచ్ఛ, ప్రశ్నించే హక్కు, సమాన అవకాశాలు లభిస్తున్నాయంటే అది రాజ్యాంగం వల్లేనని అన్నారు. అందుకే ప్రతి పౌరుడు భారత రాజ్యాంగాన్ని చదవాలని, అర్థం చేసుకోవాలని, ఆచరణలో పెట్టాలని ఓయూ ప్రొఫెసర్ గడ్డం మల్లేష్ పిలుపునిచ్చారు.

# తెలంగాణ విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి రాజీనామా

**హైదరాబాద్(జై భీమ్ న్యూస్)**

తెలంగాణ విద్యా కమిషన్ చైర్మన్, పదవీ విరమణ పొందిన ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి తన పదవికి రాజీనామా చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనకు అప్పగించిన బాధ్యతను పూర్తిచేశానని, ఇక ఆ పదవిలో కొనసాగడం సమంజసం కాదనే భావనతో రాజీనామా లేఖను రాష్ట్ర ప్రధాన కార్యదర్శికి పంపించారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఆకునూరి మురళి నిజాయితీ, నిబద్ధత కలిగిన అధికారిగా గుర్తింపు పొందారు. వరంగల్ జిల్లాకు చెందిన ఆయన గతంలో భూపాలపల్లి జిల్లా కలెక్టర్‌గా, పురావస్తు శాఖ కమిషనర్‌గా, గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్‌గా పలు కీలక బాధ్యతలు నిర్వహించారు. గతంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆహ్వానంతో విద్యాశాఖ సలహాదారుగా పనిచేసిన ఆయన, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి చేపట్టిన “నాడు-నేడు” కార్యక్రమంలో ముఖ్యమైన పాత్ర పోషించారు. అనంతరం తెలంగాణలో విద్యా, వైద్య రంగాల అభివృద్ధికి తన సేవలు అవసరమని భావించి హైదరాబాద్‌కు తిరిగి వచ్చారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం 2024 సెప్టెంబర్‌లో ఆయనను తెలంగాణ విద్యా కమిషన్ చైర్మన్‌గా నియమించింది. బాధ్యతలు చేపట్టిన తర్వాత రాష్ట్ర విద్యా వ్యవస్థలో సంస్కరణలకు సంబంధించి అనేక సూచనలు, సిఫార్సులు చేస్తూ సమగ్ర నివేదికను ప్రభుత్వానికి సమర్పించారు. ఆ నివేదికలోని కీలక అంశాలను 2027 విద్యా సంవత్సరం నుంచి అమలు చేయనున్నట్లు ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. తనకు అప్పగించిన పని పూర్తయిందనే భావనతో ఆకునూరి మురళి రాజీనామా చేయడం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. పదవుల కోసం పోటీ పడే ఈ రోజుల్లో బాధ్యతను పూర్తిచేసి స్వచ్ఛందంగా తప్పుకోవడం అరుదైన విషయమని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇటీవల ఆయన గ్రామీణ పేదరిక నిర్మూలన కోసం పనిచేస్తున్న సంస్థకు



ముఖ్య కార్యనిర్వాహక అధికారిగా బాధ్యతలు స్వీకరించారు. భవిష్యత్తులో వైద్య రంగానికి సంబంధించిన కీలక బాధ్యతలు కూడా ఆయనకు అప్పగించే అవకాశం ఉందని రాజకీయ, పరిపాలనా వర్గాల్లో చర్చ జరుగుతోంది. అప్పగించిన బాధ్యతను సమర్థంగా పూర్తి చేసి, పదవికి రాజీనామా చేసిన ఆకునూరి మురళి నిర్ణయం పరిపాలనా వర్గాల్లో ప్రత్యేక చర్చకు దారితీసింది.

## వైట్‌ఫీల్డ్‌లో “మామిడి పండ్ల మేళా”ను ప్రారంభించిన మాజీ మంత్రి అరవింద్ లింబావళి






**బెంగళూరు జై భీమ్ న్యూస్:**

మామిడి పండ్ల రాజుగా ప్రసిద్ధి చెందిన మామిడి పండు కోసం, వైట్‌ఫీల్డ్ ఇన్నర్ సర్కిల్‌లో శ్రీ వాసవి కాండిమెంట్స్ సంస్థ ఒక ప్రత్యేక “మామిడి పండ్ల మేళా”ను ఘనంగా నిర్వహించింది. కంపెనీ యజమాని స్వాతి నాయకత్వంలో జరుగుతున్న ఈ మేళాను మాజీ మంత్రి అరవింద్ లింబావళి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా లింబావళి మాట్లాడుతూ, మహాదేవపుర నియోజకవర్గంలో మొట్టమొదటిసారిగా ఇంతటి ప్రత్యేక మామిడి పండ్ల మేళా నిర్వహించడం సంతోషకరమైన విషయమని అన్నారు. వివిధ ప్రాంతాల నుండి తీసుకువచ్చిన అనేక రకాల మామిడి పండ్లు, ఇతర ఆహార పదార్థాలు ప్రజలను ఆకర్షిస్తున్నాయని ఆయన ప్రశంసించారు. రాబోయే సంవత్సరాల్లో ఈ మేళాను మరింత వైభవంగా నిర్వహించాలని ఆయన సూచించారు. ఈ మేళాలో వందకు పైగా మామిడి స్టాళ్లు, ఆహార స్టాళ్లు, ఇతర వస్తువుల స్టాళ్లు ఏర్పాటు చేశారు. మార్కెట్ ధర కంటే తక్కువ ధరలకే వినియోగదారులకు వివిధ రకాల మామిడి పండ్లను అందిస్తున్నట్లు నిర్వాహకురాలు స్వాతి తెలిపారు. ఈ సంతలో రాష్ట్రానికి చెందిన ప్రసిద్ధ మామిడి పండ్లను, ముఖ్యంగా రత్నగిరి మామిడి పండ్లను ప్రదర్శిస్తున్నారు. నగరంలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు తమ కుటుంబాలతో కలిసి వాటిని కొనడానికి, రుచి చూడటానికి వస్తున్నారు. శుక్రవారం ప్రారంభమైన ఈ “మామిడి పండ్ల మేళా” శని, ఆదివారాల్లో కూడా కొనసాగుతుందని, ప్రతిరోజూ ఉదయం 11 గంటల నుండి రాత్రి 11 గంటల వరకు ప్రజల సందర్శనార్థం తెరిచి ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. ఈ మేళాను విజయవంతం చేయడానికి ప్రజలు తమ స్నేహితులు, కుటుంబ సభ్యులతో కలిసి పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ సందర్భంగా నియోజకవర్గ నగర మండల అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, బీజేపీ సభ్యుడు ఎల్. రాజేష్, నాయకులు మధు శ్రీధర్, మరప్ప, ప్రభు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కూల్ డ్రింక్ అని చెప్పి 7 ఏళ్ల బాలికకు మూత్రం తాగించిన ప్రధానోపాధ్యాయుడు అరెస్ట్..!



**బీహార్ (జై భీమ్ న్యూస్)**

బిహార్ రాష్ట్రంలోని పూర్నియా జిల్లాలో మానవత్వాన్ని తలదించుకునే ఘటన వెలుగులోకి వచ్చింది. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ఒకటో తరగతి 7 ఏళ్ల బాలికకు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కూల్ డ్రింక్ అని నమ్మించి మూత్రం తాగించినట్లు ఆరోపణలు వచ్చాయి. సమాచారం ప్రకారం, “ఇది చాలా చల్లగా ఉంటుంది, తాగి చూడు” అంటూ ఒక మూతలో మూత్రం పోసి బాలికకు ఇచ్చినట్లు తెలుస్తోంది. విషయం తెలియని చిన్నారి అది తాగిన తర్వాత ఇంటికి వెళ్లి ఏడుస్తూ జరిగిన ఘటనను తన తల్లిదండ్రులకు వివరించింది. బాలిక కుటుంబ సభ్యులు వెంటనే పోలీసులను ఆశ్రయించడంతో కేసు నమోదు చేసిన పోలీసులు నిందిత ప్రధానోపాధ్యాయుడిని అరెస్ట్ చేశారు. ఈ ఘటనపై స్థానిక ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చిన్నారుల భద్రతకు భంగం కలిగించే ఇటువంటి చర్యలు అత్యంత ఖండనీయమైనవి. పాఠాలు చెప్పాల్సిన గురువే ఇలాంటి అమానుష చర్యలకు పాల్పడడం సమాజాన్ని కలచివేస్తోంది

## రంగారెడ్డి జిల్లా ప్రత్యేక పోక్సో ఫాస్ట్ ట్రాక్ కోర్టు రికార్డు

**రంగారెడ్డి, జై భీమ్ న్యూస్**

రంగారెడ్డి జిల్లా ప్రత్యేక పోక్సో ఫాస్ట్ ట్రాక్ కోర్టు సరికొత్త రికార్డును సృష్టించింది. చిన్నారులపై జరిగిన 150 లైంగిక వేధింపుల కేసుల్లో నిందితులకు శిక్షలు విధించింది. కేవలం రెండేళ్ల వ్యవధిలోనే వారికి శిక్షలు విధించడం గమనార్హం. పోక్సో చట్టం-2012 కింద నమోదవుతున్న కేసులను త్వరితగతిన విచారించేందుకు ప్రత్యేక పోక్సో ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేశారు. గత రెండేళ్లుగా ఈ ఫాస్ట్ ట్రాక్ కోర్టులో కేసుల విచారణలో వేగం పెరిగింది. పోక్సో కేసుల్లో బాధితులకు త్వరితగతిన న్యాయం జరగడంతో శిక్షలు, జరిమానాలు కూడా విధిస్తున్నారు. బాధితుల పునరావాసం కోసం అన్ని కేసుల్లో కలిపి దాదాపు రూ.3 కోట్లకు పైగా నష్టపరిహారాన్ని మంజూరు చేశారు. ఈ పరిహారం కూడా బాధితులకు త్వరగా అందేలా జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు ఎప్పటికప్పుడు ఆదేశాలు జారీ చేస్తోంది. రంగారెడ్డి జిల్లా ప్రత్యేక పోక్సో ఫాస్ట్ ట్రాక్ కోర్టు గత రెండేళ్ల కేసులను పరిశీలిస్తే, 10 కేసుల్లో నిందితులకు తుదిశ్వాస విడిచే వరకు శిక్షపడగా, 15 కేసుల్లో యావజ్జీవ శిక్షలు ఖరారయ్యాయి. మరో 35 కేసుల్లో ఇరవై ఏళ్ల కారాగార శిక్ష, 17 కేసుల్లో 14 ఏళ్ళ కారాగార శిక్ష విధించింది. ఏడేళ్లు, ఐదేళ్ళు, మూడేళ్ళు, రెండేళ్లు, ఏడాది జైలు శిక్షలు పడిన కేసులు కూడా ఉన్నాయి.

జై భీమ్
తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE

## కంగనా రనౌత్‌కు రహస్యంగా పెళ్లయిందా?.. వైరల్ అయిన మంగళసూత్రం



నటి, రాజకీయ నాయకురాలు కంగనా రనౌత్ రహస్యంగా పెళ్లి చేసుకున్నారా? సోషల్ మీడియాలో ఇప్పుడు ఇదే హాట్ టాపిక్. మెడలో మంగళసూత్రంతో కంగనా కనిపించిన ఒక వీడియో ఇంటర్నెట్‌లో వైరల్ కావడంతో ఈ ఊహాగానాలకు తెరలేచింది. అయితే, ఈ వార్తల్లో ఎలాంటి నిజం లేదని, అదంతా సినిమా చిత్రీకరణలో భాగమని తేలింది.

ఏం జరిగింది?

ప్రముఖ ఫోటోగ్రాఫర్ వైరల్ భయానీ తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో కంగనా రనౌత్‌కు సంబంధించిన ఒక వీడియోను షేర్ చేశారు. అందులో కంగనా సంప్రదాయ దుస్తుల్లో, మెడలో మంగళసూత్రంతో కనిపించారు. ఈ వీడియో చూసిన అభిమానులు, నెటిజన్లు ఒక్కసారిగా ఆశ్చర్యపోయారు. కంగనా ఎవరికీ చెప్పకుండా రహస్యంగా పెళ్లి చేసుకున్నారేమోనని కామెంట్ల రూపంలో ప్రశ్నల వర్షం కురిపించారు. కంగనా వైపు నుంచి గానీ, ఆమె బృందం నుంచి గానీ వెంటనే ఎలాంటి స్పందన రాకపోవడంతో ఈ ప్రచారం మరింత ఊపందుకుంది.

అసలు నిజం ఇదే!

అయితే, ఈ ప్రచారంలో వాస్తవం లేదని స్పష్టమైంది. కంగనా ధరించిన మంగళసూత్రం ఆమె వ్యక్తిగత జీవితానికి సంబంధించింది కాదు. 2014లో విడుదలై భారీ విజయం సాధించిన 'క్వీన్' సినిమాకు సీక్వెల్‌గా వస్తున్న 'క్వీన్ 2' సినిమాలోని పాత్ర కోసం ఆమె ఆ లుక్‌లో కనిపించారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ ప్రారంభమైంది. అందులో భాగంగానే కంగనా ఈ గెటప్‌లో ఉన్నారని తెలిసింది.'క్వీన్ 2' చిత్రాన్ని నిర్మిస్తున్న విషయాన్ని దర్శకుడు వికాస్ బహల్ సైతం ఇటీవల ధృవీకరించారు. "మేము కొంతకాలంగా 'క్వీన్ 2'పై పనిచేస్తున్నాం. చివరికి ఒక స్పష్టమైన రూపం వచ్చింది" అని ఆయన పింక్‌విల్లాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. మొదటి భాగంలో పెళ్లి రద్దవ్వడంతో ఒంటరిగా హనీమూన్‌కు యూరప్ వెళ్లే 'రాణి మెహ్రా' అనే యువతి పాత్రలో కంగనా నటనకు దేశవ్యాప్తంగా ప్రశంసలు దక్కాయి. ఇప్పుడు ఆ చిత్రానికి సీక్వెల్ వస్తుండటంతో సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి.

## 18 ఏళ్ల తర్వాత మమ్ముట్టి, మోహన్ లాల్.. ఓటీటీలో పొలిటికల్ థ్రిల్లర్ 'పేట్రియాట్'

మలయాళ సినీ దిగ్గజాలు మమ్ముట్టి, మోహన్ లాల్ 18 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత మళ్లీ కలిసి నటించారు. వీరు ప్రధాన పాత్రలు పోషించిన పొలిటికల్ థ్రిల్లర్ 'పేట్రియాట్'. ఈ చిత్రాన్ని ప్రముఖ దర్శకుడు మహేష్ నారాయణన్ తెరకెక్కించారు. జూన్ 5 నుంచి ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ జీ5లో ఈ సినిమా స్ట్రీమింగ్ కానుంది. మలయాళంతో పాటు తెలుగు, హిందీ, తమిళం, కన్నడ భాషల్లోనూ ఇది అందుబాటులో ఉండనుంది.దేశ భద్రత కోసం ఓ అత్యాధునిక నిఘా వ్యవస్థను రూపొందించిన వ్యక్తి, అదే వ్యవస్థను అడ్డం పెట్టుకుని కొందరు అమాయకులను బ్లాక్‌మెయిల్ చేస్తుండటాన్ని గుర్తిస్తాడు. దీంతో తను సృష్టించిన వ్యవస్థకే ఎదురు తిరుగుతాడు. ఈ క్రమంలో దేశభక్తి, దేశద్రోహం మధ్య ఉండే సన్నని గీతపై అతను చేసే పోరాటమే ఈ చిత్ర కథాంశం. గూఢచర్యం, రాజకీయాలు, టెక్నాలజీ, భావోద్వేగాలను కలగలిపి ఈ చిత్రాన్ని రూపొందించారు.మమ్ముట్టి, మోహన్ లాల్‌తో పాటు నయనతార, ఫహాద్ ఫాజిల్, కున్‌చాకో బొబన్ వంటి భారీ తారాగణం ఈ సినిమాలో నటించడం విశేషం. రేవతి, రాజీవ్ మీనన్ తదితరులు ఇతర కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ సినిమాపై దర్శకుడు మహేష్ నారాయణన్ మాట్లాడుతూ, "ప్రజలను రక్షించాల్సిన టెక్నాలజీనే వారిని భయపెట్టే ఆయుధంగా మారితే ఎలా ఉంటుందనే ఆలోచనతో ఈ కథ రాశాం" అని తెలిపారు.మమ్ముట్టి మాట్లాడుతూ, "ఇది కేవలం పొలిటికల్ థ్రిల్లర్ మాత్రమే కాదు, మనస్సాక్షి, బాధ్యత గురించి చెప్పే బలమైన కథ" అన్నారు. ఇక, చాలా ఏళ్ల తర్వాత మమ్ముట్టితో కలిసి నటించడం ప్రత్యేక అనుభూతినిచ్చిందని మోహన్ లాల్ పేర్కొన్నారు. "నిజం, అధికారం మధ్య జరిగే సంఘర్షణే ఈ సినిమా" అని ఆయన వివరించారు. ఉత్కంఠభరితమైన కథనంతో, ఆలోచింపజేసే అంశాలతో 'పేట్రియాట్' ప్రేక్షకులను ఆకట్టుకుంటుందని చిత్రబృందం విశ్వాసం వ్యక్తం చేస్తోంది.





# 'బాహుబలి' బడ్జెట్ గురించి తమన్నా ఆసక్తికర వ్యాఖ్యలు

### 'బాహుబలి' కోసం తీసుకున్న ప్రతి నిర్ణయం అద్భుతమన్న తమన్నా

### ప్రాంతీయ భాషకు చెందిన సినిమాను రూ. 200 కోట్లతో తీయడం సాధారణ విషయం కాదని వ్యాఖ్య

ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా రాజమౌళి చిత్రాన్ని నిర్మించారన్న తమన్నా

ఒకప్పుడు టాప్ స్టార్ హీరోల సరసన నటిస్తూ సౌత్ ఇండియాలోనే మోస్ట్ వాంటెడ్ అగ్ర తారగా ఒక వెలుగు వెలిగింది మిల్కీ బ్యూటీ తమన్నా. అయితే, ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ టాలీవుడ్‌కు కాస్త దూరమై, బాలీవుడ్‌లోనే వరుస ప్రాజెక్టులతో బిజీగా గడుపుతోంది. తాజాగా తమన్నా ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో తన కెరీర్‌లోనే బిగ్గెస్ట్ మైల్‌స్టోన్ హిట్‌గా నిలిచిన 'బాహుబలి' చిత్రం గురించి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. తమన్నా తన ఇంటర్వ్యూలో బాహుబలి బడ్జెట్, ట్రేడ్ రిస్క్ గురించి ఆసక్తికరమైన విషయాలను పంచుకుంది. "నేటి పరిస్థితులను బట్టి ఒక్కసారి వెనక్కి తిరిగి చూసుకుంటే బాహుబలి కోసం తీసుకున్న ప్రతి నిర్ణయం అద్భుతమైనదిగా అనిపిస్తోంది. కానీ ఆ సినిమా తీస్తున్న సమయంలో ట్రేడ్ లెక్కలు పూర్తిగా భిన్నంగా ఉండేవి. కేవలం ఒక ప్రాంతీయ భాషకు సంబంధించిన సినిమా కోసం ఆ రోజుల్లోనే రూ. 200 కోట్ల బడ్జెట్‌ను ఖర్చు చేయడం సాధారణమైన విషయం కాదు. అప్పటి మార్కెట్ పరిస్థితులను బట్టి వ్యాపార పరంగా చూస్తే.. అది ఫ్లాప్‌కు దారితీసే అత్యంత ప్రమాదకరమైన మార్గం లాగా అనిపించింది. కానీ ఆ రోజుల్లో రాజమౌళి తన విజన్‌ను నమ్మారు. ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా ఆ చిత్రాన్ని తెరకెక్కించారు కాబట్టే, అంతటి అద్భుతమైన గ్లోబల్ విజయాన్ని సాధించింది. లేదంటే చాలా పెద్ద సమస్యలు ఎదురయ్యేవి" అని తమన్నా జక్కన్న విజన్‌ను కొనియాడింది.